ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

చోరీలకు పాల్పడిన నిందితులకై ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయండి




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 270 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 26 సెప్టెంబర్ 2025

# రెడ్ అలెర్ట్

## తెలంగాణలో భారీ వర్షాలు..

### కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు



- కలెక్టర్లు అప్రమత్తంగా ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలన్న ముఖ్యమంత్రి
- అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే ఖాళీ చేయించాలని సూచన
- విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖకు సూచన

2లో.



రానున్న రెండు రోజుల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆయన కీలక సూచనలు జారీ చేశారు. కలెక్టర్లు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు.

# రాజ్‌భవన్‌కు చేరిన ఫైల్

## ఫార్ములా ఈ-రేసు కేసులో

## కేటీఆర్‌కు బిగుస్తున్న ఉచ్చు..




- కేటీఆర్‌పై ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి కోరిన ప్రభుత్వం
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి రాజ్‌భవన్‌కు చేరిన దస్త్రం
- ఫైల్‌పై న్యాయనిపుణుల అభిప్రాయం కోరుతున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- కేటీఆర్ ఆదేశాలతోనే రూ. 54.88 కోట్ల నష్టం జరిగిందన్న ఏసీబీ నివేదిక
- విజిలెన్స్ కమిషనర్ కూడా ప్రాసిక్యూషన్‌కు గ్రీన్ సిగ్నల్
- ఐఏఎస్ అరవింద్ కుమార్‌పై చర్యలకు కేంద్ర అనుమతి కోసం లేఖ

# స్థానిక ఎన్నికలపై బిఆర్ఎస్ అప్రమత్తం

## నేతలను అలర్ట్ చేసిన వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

## ముఖ్యనేతలతో కెటిఆర్, హరీష్ రావుల టెలి కాన్ఫరెన్స్

**హైదరాబాద్,సెప్టెంబర్ 25(పీసీడబ్ల్యూ న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా జరిగే అవకాశం ఉందన్న సమాచారంతో బిఆర్ఎస్ అప్రమత్తం అయ్యింది. పార్టీ శ్రేణులను,కార్యకర్తలను అలర్ట్ చేసింది. ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సూచించారు. పార్టీ నేతలతో కేటీఆర్, హరీశ్‌రావు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో సన్నాహక సమావేశాలు ఏర్పాటు- చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లను ఆదేశించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. **మిగతాది 2లో...**



# సచివాలయంలో ఘనంగా బతుకమ్మ

## వేడుకలకు హాజరైన మంత్రులు సీతక్క, సురేఖ



**హైదరాబాద్,సెప్టెంబర్ 25(పీసీడబ్ల్యూ న్యూస్):** డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ ఉత్సవాలను గురువారం సాయంత్రం అత్యంత ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర అటవీ, పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ బతుకమ్మ ఉత్సవాలలో సచివాలయంలోని ఉన్నతాధికారుల నుండి అన్ని స్థాయిల్లోని మహిళా ఉద్యోగులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు.

**మిగతాది 2లో...**

# మద్యం దుకాణాల కేటాయింపు షెడ్యూల్ ఖరారు




# దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర కీలకం


- రూ.30 వేల కోట్లతో రోడ్ల నిర్మాణానికి కేంద్రం ఆమోదం
- రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారుల నిర్మాణం
- రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్టానికి మంజూరు
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో రహదారులపై చర్చ
- మీడియా సమావేశంలో వెల్లడించిన కిషన్ రెడ్డి
- కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు బిజెపి ఫోబియా పట్టుకుందని విమర్శలు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 25(పీసీడబ్ల్యూ న్యూస్):** దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర చాలా కీలకమని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో కూడా అభివృద్ధికి సరైన అడుగులు పడుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..వివిధ రాష్ట్రాలతో తెలంగాణకు జాతీయ రహదారులు అనుసంధానం **మిగతాది 2లో...**



# స్మితా సబర్వాల్ పై చర్యలు వద్దు.

- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికలో తన పేరు చేర్చడంపై స్మిత అభ్యంతరం
- కమిషన్ నివేదికను కొట్టివేయాలంటూ న్యాయస్థానంలో పిటిషన్
- ఈ నివేదిక ఆధారంగా స్మితా సబర్వాల్ పై చర్యలు తీసుకోవద్దన్న కోర్టు




# గ్రూప్-1 విజేతలకు 27న నియామకపత్రాలు

- సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందచేత
- సిఎస్ రామకృష్ణారావు వెల్లడి




# బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

## వాటాల తేడాలు రావడంతోనే కేసీఆర్ కుటుంబంలో కల్లోలం

## ఆ పార్టీని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు : మహేశ్‌కుమార్‌గౌడ్

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 25(పీసీడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో నూకలు చెల్లాయని, ఆ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలవడం తథ్యమని ఆశాభావం వ్యక్తంచేశారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణను వంతులవారీగా పంచుకున్నారని.. ఇప్పుడు వాటాల దగ్గర తేడా రావడంతో కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

మిగతాది 2లో...



# దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర కీలకం

(మొదటి పేజీ తరువాయి)

అయ్యాయని, జాతీయ రహదారుల నిర్వహణ వల్ల దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు తగ్గాయని తెలియజేశారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమై తెలంగాణ రహదారులపై చర్చించానని, రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారులకు నిర్మాణం చేపట్టాం అని పేర్కొన్నారు. రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్ట్రానికి మంజూరు చేశామని, రూ.30 వేల కోట్లకు పైగా నూతన జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధిగా.. తెలంగాణ రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు రావాలని, ప్రజలకు మేలు జరగాలని కోరుకునే వ్యక్తుల్లో ముందువరసలో నేనుంటాను.. మా మంత్రిత్వ శాఖలో.. తెలంగాణ ప్రాజెక్టులకోసం స్పెషల్ సెల్ ఏర్పాటు చేసుకుని.. అన్నిరకాల అభివృద్ధి పనులను మానిటర్ చేస్తున్నాను.. మా పార్టీ తెలంగాణ అభివృద్ధికి చిత్త శుద్ధితో పనిచేస్తుంది.. రీజనల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ మెట్రో విషయంలో.. అందరికంటే ముందే మేం ప్రొయాక్టివ్ గా వ్యవహరించామని తెలిపారు. ట్రిపుల్ ఆర్ కు ముందుగానే కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది.. మెట్రో విషయంలో.. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలి.. ఆర్థిక సంస్థలు రుణాలు ఇస్తున్నప్పుడు.. చాలా విషయాలపై స్పష్టత కావాలని అడుగుతారు.. మెట్రో విషయంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసినపుడు.. వారు చాలా స్పష్టంగా చెప్పారు.. ఇప్పుడు మెట్రో రైల్ నిర్వహిస్తున్న ఎల్ అండ్ టి కొత్తగా నిర్మాణం చేపట్టనున్న కంపెనీ మధ్య ఏమైనా ఒప్పందం జరిగిందా అని ప్రశ్నించారు.. హైదరాబాద్ మెట్రో ఇప్పటికే నష్టాల్లో నడుస్తోంది.. ఇది రాష్ట్ర ప్రభుత్వంలోని అంశం. అది రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం. దీన్ని వారే తేల్చుకోవాలి.. మెట్రో అంశానికి అన్నిరకాలుగా మా సహకారం ఉంటుందని కిషన్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం పై సీబీఐ ప్రతిపాదనలు అందాయని పరిశీలనలో ఉందని తెలిపారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు బీజేపీ ఫోబియా పట్టుకుంది... రెండు పార్టీలు అర్థం పర్థం లేకుండా, ఆధారాల్లేకుండా.. మాట్లాడుతున్నారు. మీరు మాకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా.. మేం ఇండిపెండెంట్ గా ముందుకెళ్తాం.. ఈ రెండు పార్టీలకు ప్రత్యామ్నాయంగా.. బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చే దిశగా పనిచేస్తున్నాం.. బీసీ రిజర్వేషన్ పెరగాలని అసెంబ్లీలో మద్దతిచ్చాం.. ఇది కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశం కాదు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా.. 42శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఇదే సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీపై ప్రతి ఒక్కరూ ఆరోపణలు చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీల నేతలు విచిత్రమైన మానసిక వ్యాధితో బాధపడుతున్నారని అన్నారు. వాళ్లకు బిజెపి ఫోబియా పట్టుకుందన్నారు. చిల్లర మాటలు, అవగాహన లేకుండా, ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారని తెలిపారు. బిజెపికి తెలంగాణలో ఎవరితో కలవాల్సిన అవసరం లేదన్నారు. కెసిఆర్, కేటీఆర్, బిఆర్ఎస్, కాంగ్రెస్‌లతో బిజెపి ఎప్పుడు కలవదని స్పష్టం చేశారు. కలిసి కాపురాలు చేసింది మీరు.. ఎన్నికల్లో పొత్తులు పెట్టుకుంది మీరు.. మంత్రి పదవులు పంచుకుంది మీరు.. బిజెపికి ఎటువంటి అవసరం లేదని ఫైర్ అయ్యారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా స్వతంత్రంగా పోటీ- చేస్తాం.. టిఆర్ఎస్, కాంగ్రెస్లకు ప్రత్యామ్నాయంగా అధికారంలోకి వచ్చేందుకే మా ప్రయత్నం చేస్తామని కిషన్ రెడ్డి తెలిపారు.

ముఖ్యమంత్రి వ్యవహారశైలి సమంజసంగా లేదు. జెన్ జీ విషయంలో కేటీఆర్ వ్యాఖ్యలు దేశద్రోహ వ్యాఖ్యలు.. నేపాల్ లో జరిగినట్లుగా.. పీఎం ఇంటిపైనా, మంత్రుల ఇంటిపైనా.. న్యాయస్థానాలపైనా దాడులు జరిగినట్లుగా.. ఇక్కడ జరగాలని కేటీఆర్ భావిస్తున్నారా? బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఇక్కడ అమలవుతోంది.. దేశంలో సమర్థవంతమైన నాయకత్వం ఉంది. అభివృద్ధి వేగవంతంగా సాగుతోంది. ప్రపంచ దేశాలతో పోలిస్తే.. మనం వేగంగా పురోగతి సాధిస్తున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో.. కొందరు దివాళాకోరు మాటలు మాట్లాడం సరికాదు. ప్రజలు ఇలాంటి వ్యాఖ్యలను ఖండించాలని సంచలన వ్యాఖ్యలు చేశారు.

## మద్యం దుకాణాల కేటాయింపు షెడ్యూల్ ఖరారు

**హైదరాబాద్,సెప్టెంబర్ 25(పీసీడబ్ల్యూ న్యూస్):** మద్యం దుకాణాల కేటాయింపు, షెడ్యూల్‌కు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 2,620 మద్యం దుకాణాలకు శుక్రవారం నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మార్గదర్శకాల్లో ప్రభుత్వం పేర్కొంది. ఇక అక్టోబర్ 23వ తేదీన లాటరీ పద్ధతిలో దుకాణాలను కేటాయించనున్నారు. 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30వ తేదీ వరకు అంటే రెండేళ్ల కాలానికి అనుమతులతో ఎక్సైజ్ శాఖ కొత్త లైసెన్సులు జారీ చేయనుంది. కొత్త మద్యం దుకాణాలకు దరఖాస్తు రుసుం రూ. 3 లక్షలుగా నిర్ధారించారు. ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం శిక్ష పడిన వారు, ప్రభుత్వానికి బకాయిలు పడి సక్రమంగా చెల్లింపులు చేయని వారు దుకాణాలు పొందేందుకు అనర్హులు. ఇక మద్యం దుకాణాల కేటాయింపుల్లో గౌడ సామాజిక వర్గానికి 15 శాతం, ఎస్సీలకు 10, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించనున్నారు. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ దరఖాస్తుదారులకు కుల ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరి చేశారు అధికారులు.

## స్థానిక ఎన్నికలపై బిఆర్ఎస్ అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)

అందరితో మమేకమై ఉండే గెలుపు గుర్రాలకు పోటీకి అవకాశం కల్పించేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని.. ప్రజలు భారత రాష్ట్ర సమితి, కేసీఆర్ వైపు ఎదురు చూస్తున్నారన్నారు. హామీలు అమలు చేయకపోవడం, ప్రభుత్వ వైఫల్యాలు, స్థానిక సమస్యల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పల్లె ప్రగతి పేరిట గ్రామీణ ప్రాంతాల్లో భారత రాష్ట్ర సమితి హయాంలో చేసిన కార్యక్రమాలు, వాటి ఫలితాలు.. ఇప్పుడు పల్లెల్లో పరిస్థితిని కూడా ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని వివరించారు. బతుకమ్మ పండుగకు కూడా రాష్ట్ర ప్రభుత్వం సరైన ఏర్పాట్లు చేయలేదని, తెలంగాణ సంస్కృతి పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. స్థానికంగా భారత రాష్ట్ర సమితి నేతల ద్వారా బతుకమ్మ కోసం ఏర్పాట్లు- చేసేలా చూడాలని సూచించారు.అదే సందర్భంలో ప్రజలతో నిత్యం సంబంధాలు నెరుపుతూ ముందుడాలని అన్నారు.



## సచివాలయంలో ఘనంగా బతుకమ్మ

(మొదటి పేజీ తరువాయి)

తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులు, వారి పిల్లలు, చిన్నారులు అంతా ఒక చోట చేరి ఆటపాటలతో సంబరాలు చేశారు. దాండియా, బతుకమ్మ ఆటపాటల మధ్య జరిగిన ఈ ఉత్సవాలలో సచివాలయ ఉన్నతాధికారులు, ఉద్యోగుల సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు రమాదేవి, సంఘం సభ్యులు శైలజ, మంగ, చంద్రకళ పాల్గొన్నారు.

## స్మితా సబర్వాల్ పై చర్యలు వద్దు

**హైదరాబాద్,సెప్టెంబర్ 25(పీసీడబ్ల్యూ న్యూస్):**కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి కేసులో ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్ కు హైకోర్టు ఊరటనిచ్చింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై విచారణ జరిపిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇటీవల ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన విషయం విదితమే. ఈ నివేదికలో ఐఏఎస్ స్మితా సబర్వాల్ పేరును కూడా కమిషన్ పేర్కొంది. దీనిపై స్మితా సబర్వాల్ హైకోర్టును ఆశ్రయించారు.నోటీసుల జారీ, వాంగ్మూలం నమోదు చేసిన విధానాన్ని ఆమె న్యాయస్థానంలో సవాల్ చేశారు. కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. తనపై తదుపరి చర్యలు చేపట్టకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా స్మితా సబర్వాల్ పై చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. ఇప్పటికే దాఖలైన పిటిషన్లతో కలిపి దీనిని విచారిస్తామని పేర్కొంది.

## గ్రూప్-1 విజేతలకు 27న నియామకపత్రాలు

### సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందచేత

### సిఎస్ రామకృష్ణారావు వెల్లడి

**హైదరాబాద్,సెప్టెంబర్ 25(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన గ్రూప్ -1 అభ్యర్థులకు ఈనెల 27న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచే నియామక పత్రాలు అందించనున్నట్టు- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వెల్లడించారు. శనివారం సాయంత్రం శిల్పకళా వేదికలో నిర్వహించనున్న కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత ఉన్నత అధికారులతో సి.ఎస్. టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రూప్-1 ద్వారా ఎంపి-కై-న 563 మంది అభ్యర్థులకు అపాయిం-టె-÷-మంట్ ఆర్డర్లు అందిస్తారని సిఎస్ తెలిపారు. దాదాపు 18 శాఖలకు చెందిన అభ్యర్థులు ఉన్నారు. రాష్ట్ర మంత్రులందరినీ కూడా ఆహ్వానిస్తున్నట్టు- సి.ఎస్ తెలిపారు. ఎంపి-కై-న అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం రేపటిలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఒక్కొక్క అభ్యర్థికి చెందిన ఇద్దరు కుటుంబ సభ్యులను అనుమతించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నియామకాల్లో అత్యధికంగా, రెవిన్యూ, హోం, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన వారే అధికంగా ఉన్నందున, రెవిన్యూ, హోం, జిఎడి కార్యదర్శులు ఈ కార్యక్రమ నిర్వహణలో సమన్వయంతో ఏర్పాట్లు- పూర్తి చేయాలని సి.ఎస్. ఆదేశించారు. నియామక పత్రాలు పొందే అభ్యర్థులు రాబోయే 30 సంవత్సరాలలో సర్వీస్ లో ఉంటారు కాబట్టి, వీరికి హార్థిక ఉత్తేజకరమైన వాతావరణంలో నియామక పత్రాలు అందచేయాలని, ప్రభుత్వ సర్వీస్ పట్ల వారికి ఉన్నత భావన కలిగేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు తగు ఏర్పాట్లు- చేయాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సబ్యసాచి ఘోష్, వికాస్ రాజ్, హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, డీజీపీ జితేందర్, ముఖ్య కార్యదర్శులు బెనహర్ మహే ష్ దత్ ఎక్కా, సందీప్ కుమార్ సుల్తానియా, కార్యదర్శులు లోకేష్ కుమార్, టీ-కే శ్రీదేవి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక తదితర అధికారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

(మొదటి పేజీ తరువాయి)

జూబ్లీహిల్స్‌లో ఒక్క సామాజికవర్గానికే కాకుండా అందరికీ సంక్షేమం, అభివృద్ధి అమలు చేస్తున్నామని తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికపై సర్వేలు చేస్తున్నామని.. సర్వేలో ఎవరూ ముందుంటే వారికే సీటు ఇస్తామని క్లారిటీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో గెలిచే వారికి సీటు ఇస్తామని స్పష్టం చేశారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతగానో అభివృద్ధి చేశామని చెప్పుకొచ్చారు. గురువారం ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ చేశారు మహేష్ కుమార్ గౌడ్. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో చాలామంది రేసులో ఉన్నారని చెప్పుకొచ్చారు. సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్, నవీన్ యాదవ్ , బొంతు రామ్మోహన్‌లతో సహ పలువురు జూబ్లీహిల్స్ టికెట్ అడుగుతున్నారని గుర్తుచేశారు. స్థానికులకు జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వాలనే డిమాండ్ ఉందని తెలిపారు. మంత్రుల కమిటీ, సర్వే ఫలితాల ఆధారంగా నిర్ణయాలు ఉంటాయని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ కూడా కాంగ్రెస్ ఖాతాలోకే వస్తోందని చెప్పుకొచ్చారు. గతంలో కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందని గుర్తుచేశారు. గాంధీ భవన్‌లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం చాలా బాగా జరుగుతోందని చెప్పుకొచ్చారు. గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అధ్యక్షతన తెలంగాణ డీసీసీల అంశంపై సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. రాహుల్ గాంధీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఏఐసీసీ కొత్తగా ఎంపిక చేసిన 22 మంది అబ్జర్వర్లు హాజరవుతారని తెలిపారు. అక్టోబర్ 4వ తేదీన 22 మంది అబ్జర్వర్లు తెలంగాణలో పర్యటిస్తారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. హైడ్రాతో సామాన్యుడికి ఇబ్బంది లేదు. కబ్జా చేసిన వారికే హైడ్రాతో ఇబ్బందులు. ప్రభుత్వ భూమి పోకుండా ఉండేలా హైడ్రా పని చేస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు హైడ్రా కూలగొట్టడానికి వెళ్లింది, కానీ కోర్టు ఆర్డర్ స్థానికులు తీసుకొచ్చారు ఆగిపోయింది. తన, మన భేదం లేకుండా హైడ్రా పని చేస్తోంది. పీసీసీ పాదయాత్ర సీఎం రేవంత్ రెడ్డికి, ఇన్‌చార్జ్ మీనాక్షి నటారాజన్‌కి తెలియకుండా చేశారని కొందరు గతంలో ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాలుగు ముక్కలు అయింది. బీఆర్ఎస్ మళ్లీ పునర్జీవం పోసుకోదు. ఏం చూసి బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరిస్తారు. కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితం అయ్యారు. బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి బీజేపీ నాయకులకు ఉంటే ఒక్కరోజులో బీసీ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపొచ్చు ' అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి అన్నిటిపైన సీబీఐ విచారణ జరిపితే బాగుంటుంది. కవితది ఆస్తుల పంచాయితీ. కాంగ్రెస్‌తో కవితకు ఏలాంటి సంబంధం లేదు. కవితకు ప్రజల్లో ఏం ఇమేజ్ ఉంది ?. దోపిడీ చేసిన వారిని ప్రజలు ఎందుకు ఆదరిస్తారు. ఫోన్ ట్యాపింగ్ పెద్ద కేసు, అందరి వాయిస్‌లు రికార్డు చేశారు. నాది, రేవంత్‌రెడ్డిది రెండున్నరేళ్ల నుంచి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసింది. నేను వాడిన జియో సిమ్ కార్డు నెంబర్ జియోసంస్థకు గత కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చింది. జియో సంస్థకు రాసిన లేఖ కూడా దొరికింది. ఫోన్ ట్యాపింగ్ చేసి కేసీఆర్, కేటీఆర్ వ్యూహ రచన చేసి గత ఎన్నికల్లో గెలిచారు. ఫార్ములా ఈ కారు రేసు కేసులో కేటీఆర్ అరెస్ట్ తప్పదు.. క్లియర్ ఆధారాలు ఉన్నాయి' అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# రాజ్‌భవన్‌కు చేరిన ఫైల్

### ఫార్ములా ఈ-రేసు కేసులో

### కేటీఆర్‌కు బిగుస్తున్న ఉచ్చు..

**హైదరాబాద్,సెప్టెంబర్ 25(పీసీడబ్ల్యూ న్యూస్):**

రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైన ఫార్ములా ఈ-రేసు కేసు వ్యవహారం కీలక దశకు చేరుకుంది. ఈ కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్‌పై ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌ను కోరింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి సంబంధిత దస్త్రం రాజ్‌భవన్‌కు చేరినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ ఫైల్‌ను అందుకున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, దీనిపై న్యాయపరమైన అంశాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. వారి సూచనల అనంతరం గవర్నర్ తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

అంతకుముందు, ఈ కేసుపై లోతైన దర్యాప్తు చేపట్టిన అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ), కేటీఆర్‌తో పాటు ఇతర నిందితులపై ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరింది. ఏసీబీ నివేదికను పరిశీలించిన విజిలెన్స్ కమిషనర్ కూడా ఇందుకు పచ్చజెండా ఊపారు. ఈ సిఫార్సుల ఆధారంగానే ప్రభుత్వం ఇప్పుడు గవర్నర్ అనుమతి కోసం ఫైల్‌ను ముందుకు పంపింది.

**ఏసీబీ నివేదికలో కీలక ఆరోపణలు**

ఫార్ములా ఈ-రేసు ఒప్పందం నుంచి నిధుల చెల్లింపుల వరకు అనేక నిబంధనలను ఉల్లంఘించారని ఏసీబీ తన నివేదికలో స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా రెండు విడతల్లో విదేశీ కరెన్సీ రూపంలో డబ్బు చెల్లించడం వల్ల ప్రభుత్వ




ఖజానాకు రూ. 54.88 కోట్ల నష్టం వాటిల్లిందని పేర్కొంది. అప్పటి పురపాలక శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ ఆదేశాల మేరకే ఈ ప్రక్రియ మొత్తం జరిగిందని చెప్పడానికి తమ వద్ద పక్కా ఆధారాలు ఉన్నాయని ఏసీబీ తెలిపినట్లు సమాచారం.ఈ కేసులో కేటీఆర్‌తో పాటు ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఫార్ములా ఈ-ఆపరేషన్స్ (ఎఫ్ఈవో) సంస్థ, ఏస్ నెక్స్ట్‌జెన్ సంస్థ ఎండీలను ఏసీబీ నిందితులుగా చేర్చింది. ఐఏఎస్ అధికారి అయిన అరవింద్ కుమార్‌పై అవినీతి నిరోధక చట్టం కింద చర్యలు తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. దీంతో, ఆయనపై ప్రాసిక్యూషన్‌కు అనుమతినివ్వాలని కోరుతూ కేంద్ర సిబ్బంది, వ్యవహారాల శాఖకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో లేఖ రాయనున్నట్లు తెలిసింది. హెచ్ఎండీఏ నిధులను క్యాబినెట్ అనుమతి లేకుండా చెల్లించారంటూ పురపాలకశాఖ కార్యదర్శి దానకిశోర్ ఇచ్చిన ఫిర్యాదుతో గతేడాది ఏసీబీ ఈ కేసు నమోదు చేసిన విషయం విదితమే.

## బీ అలెర్ట్

**హైదరాబాద్,సెప్టెంబర్ 25(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో రానున్న రెండ్రోజులపాటు- భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశారు. వర్షాలపై నిరంతరం మానిటర్ చేయాలని సూచించారు. మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశముందని, నిరంతరం జాగ్రత్తగా ఉండాలని అధికారులను రేవంత్ ఆదేశించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు హై అలెర్ట్‌గా ఉండి పరిస్థితిని సమీక్షించాలని కోరారు. అవసరమైతే లోతట్టు- ప్రాంతాల ప్రజలను ముందుగానే ఖాళీ చేయించి, పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు.అన్ని కాజ్ వేలను పరిశీలించాలని, రోడ్లపై వరద నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తుగానే ట్రాఫిక్‌ను క్లియర్ చేయాలన్నారు. విద్యుత్ శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అంతరాయం లేకుండా కరెంట్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. వేలాడే వైర్లను తొలగించటంతో పాటు-, ఎలాంటి ప్రాణాపాయం జరగకుండా చూడాలన్నారు. దసరా సెలవులు ఉన్నప్పటికీ విద్యా సంస్థలు కూడా వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ, హైడ్రాతోపాటు-, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇదిలావుంటే హైదరాబాద్ నగరంలో మళ్లీ వర్షం మొదలైంది. గురువారం సాయంత్రం నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. అమీర్ పేట్, పంజాగుట్ట, ఖైరతాబాద్, బేగంపేట, ప్యాటీ-÷-న, పారడైజ్, సికింద్రాబాద్, కోఠి, అబిడ్స్, చాదర్ ఘట్, మలక్ పేట్ తదితర ప్రాంతాల్లో వాన పడింది. గత వారం రోజులుగా అకాశమంతా మబ్బులుగా ఉంటూ అక్కడక్కడ వర్షం కురుస్తోంది. ఇక రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చిరికలు జారీ చేసింది. ఈ క్రమంలో సిఎం రేవంత్ రెడ్డి వర్షాలపై స్పందించారు. రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని జిల్లా కలెక్టర్లకు సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

# ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు





**● హాజరైన ప్రముఖ హైకోర్టు న్యాయవాది కాంపెల్లి ఉదయ కాంత్**

**బెల్లంపల్లి , సెప్టెంబర్ 25(పీసీడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ హైకోర్టు న్యాయవాది కాంపెల్లి ఉదయ కాంత్, రిటైర్డ్ స్కూల్ టీచర్ ఎర్ర సువర్ణ, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఆదర్శ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ఏ అంజయ్య అధ్యక్షత వహించా రు. కళాశాల ప్రాంగణంలో రకరకాల పువ్వులతో బతుకమ్మలు పేర్చుకొని ప్రతి గ్రూపు నుండి విద్యార్థిని విద్యార్థులు కళాశాల ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలు జరుపుకోవడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ బతుకమ్మలకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎర్ర సువర్ణ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను తెలంగాణ వారసత్వాన్ని భావితరాల వాళ్లకు అందించడం మనందరి బాధ్యత అని సూచించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ అంజయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో బతుకమ్మ పాత్ర ఎంతో ఉందని ధైర్య సాహసాలు ఉన్నటువంటి స్త్రీలు ఉద్యమంలో పాల్గొని తెలంగాణ సాధన కొరకు ఎంతో కృషి చేశారని చరిత్రలో బతుకమ్మ గురించి ఎంతో వివరణ ఉందని తెలంగాణ ప్రజలు కలిసి మెలిసి ఇలాంటి పర్వదినాలు జరుపుకోవాలని సూచించారు. అలాగే విద్యార్థిని, విద్యార్థులు ఈ నెల26న పేరెంట్స్ కమిటీ మీటింగ్ కు తల్లిదండ్రులను తీసుకొని రావాలని సూచించారు. ఈ కళాశాల పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకే కాకుండా తెలివైన విద్యార్థులు కూడా ఈ కళాశాలలో చేరారని కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. ప్రముఖ హైకోర్టు న్యాయవాది రాంపల్లి ఉదయ కాంత్ మాట్లాడుతూ బతుకమ్మ సంబరాలు అంటే ఆడడం పాడడం కాదని మన తెలంగాణ ఉద్యమ చరిత్రని స్మరించుకోవడమే అని మనం మరువద్దని అన్నారు. ఆనాటి వీరుల త్యాగ ఫలితమే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమని అన్నారు. చాకలి ఐలమ్మ పూర్తితో మహిళలు, విద్యార్థులు వారి హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యాలయాలకి అన్ని వసతులు కల్పిస్తున్నారని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ కు ఉత్తమ ప్రిన్సిపాల్ గా ప్రభుత్వం గుర్తించడం సంతోషకరమని అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సోమయ్య, అధ్యాపకులు గురుపాదం, చంద్రయ్య, సీనియర్ లెక్చరర్ కృష్ణవేణి, అధ్యాపక బృందం ఎన్ ఎస్ యు ఐ బాధ్యులు ముద్దం శివప్రసాద్, రోహిత్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చోరీలకు పాల్పడిన నిందితులకై ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయండి



**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**



**హన్మకొండ,సెప్టెంబర్ 25(పీసీడబ్ల్యూ న్యూస్):** చోరీలకు పాల్పడిన నిందితులను పట్టు కొనేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని వారిని అరెస్ట్ చేసి నిందితుల నుండి చోరీ సోత్తును స్వాధీనం చేసుకున్నప్పుడే ప్రజలకు పోలీసుల పట్ల నమ్మకం, గౌరవం పెరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని కాకతీయ విశ్వ విద్యాలయము సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులు పాల్గోన్న ఈ సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా సుధీర్ఘ కాలంగా పెండింగ్ లో వున్న కేసులను సమీక్ష జరిపడం తో పాటు పెండింగ్ కు గల కారణాలను పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారుల ను అడిగి తెలుసుకోవడం తో పాటు కేసుల పరిష్కారం కోసం అధికారులు తీసుకోవాల్సిన చర్యలను పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ చోరీలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడం కోసం ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయడంతో పాటు నిందితులు దేశంలో ఎక్కడ వున్న అరెస్టు చేసేందుకు పోలీస్ అధికారులు ప్రణాళికను రూపోందించుకోవాలని, కేసుల్లోని నిందితులను అరెస్టు చేయడంలో స్టేషన్ అధికారులు అలసత్వం వహించోద్దని, నేరాల నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల భాగ స్వామ్యంతో సిసి కెమెరాల ఏర్పాటుకై కృషి చేయడంతో సిసి కెమెరాల వినియోగం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ముఖ్యంగా నిందితులకు కచ్చితంగా శిక్ష పడే రీతిలో పోలీస్ అధికారులు దర్యాప్తు చేపట్టాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో నేర చరిత్ర వున్న వ్యక్తుల ప్రస్తుత స్థితిగతుల పై వివరాలు అందు బాటులో వుంచాలని, ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్ కేసులను ట్రాఫిక్ పోలీసులతో పాటు, లా అండ్ ఆర్డర్ పోలీసులు నమోదు చేయాల్సి వుంటుందని పోలీస్ స్టేషన్ లోని సిబ్బంది రోటేషన్ పద్దతిలో విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్లలో ఆహ్లాద కరమైన వాతవరణం కోసం మొక్కల పెంపకంతో పాటు స్టేషన్ పరిసరాల్లో పరిశుభ్రంగా వుంచాలని ఇందుకోసం వారంలో ఒక రోజు శ్రమదానం చేయాల్సి వుంటుందని సిపి పోలీస్ అధికారులకు సూచించారుఈ సమావేశంలో ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్‌కుమార్, వరంగల్ జనగాం ఏఎస్పీలు శుభం, చేతన్‌నితిన్, అదనపు డిసిపిలు రవి, ప్రభాకర్‌రావు, బాలస్వామి, సురేష్‌కుమార్,తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

# రూ. 4.29 కోట్ల వ్యయంతో ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి



**● రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ● ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి పనులు, సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్**



**హన్మకొండ,సెప్టెంబర్ 25(పీసీడబ్ల్యూ న్యూస్):** ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధిని రూ. 4.29 కోట్ల వ్యయంతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దినట్లు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం సాయంత్రం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) రూ. 4.29 కోట్ల నిధులతో నిర్మించిన ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి పనులను మంత్రి పొన్నం ప్రభాకర్, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, హనుమకొండ, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, హైమావతి, సిద్దిపేట అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, కుడా వైస్ ఛైర్మన్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. అనంతరం స్విచ్ ఆన్ చేసి సెంట్రల్ లైటింగ్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కుడా నిధులతో ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఎల్కతుర్తి అభివృద్ధికి ఇచ్చిన హామీ మేరకు ఆస్పత్రి ఉన్నతీకరణ, విద్యుత్ ఉపకేంద్రం, రోడ్లు, ఇతరత్రా అభివృద్ధి పనులు మంజూరు అయి ఉన్నాయని అన్నారు. బాసర ఐఐటీ క్యాంపస్ ఏర్పాటుకు స్థల సేకరణతో పాటు ఇతరత్రా కారణాల వల్ల ఆలస్యమైందని, కానీ వచ్చే ఏడాది తప్పకుండా తీసుకువస్తామన్నారు. వంగరలో కూడా నవోదయ విద్యాలయం ఏర్పాటుకు స్థల సేకరణ జరుగుతుందని, వీలైనంత తొందరలో తీసుకు వచ్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజక వర్గ కేంద్రంలో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలను తీసుకురావడం జరిగిందని, ఐదు కోర్సులతో తరగతులు జరుగుతున్నాయన్నారు. కోహెడ లో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ జరుగుతుందని, విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తున్నట్లు పేర్కొన్నారు. హుస్నాబాద్ ఆసుపత్రిని 150 నుండి 250 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేసి పీజీ కోర్సులకు అందించే విధంగా వైద్యారోగ్య శాఖ మంత్రిని కోరినట్లు తెలిపారు. త్వరలో వీటిని ప్రారంభించుకోబోతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, కుడా సిపివో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, విద్యుత్ శాఖ అధికారులు, మండల అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా గర్వకారణం: దైనంపల్లి ప్రవీణ్

**మల్టిజోన్-1లో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (DSP) పదవి**



**ములుగు జిల్లా,సెప్టెంబర్ 25(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (TSPSC) నిర్వహించిన గ్రూప్-1 పరీక్షలో ములుగు జిల్లా ఏటూరునాగారం, మండలం కి చెందిన యువకుడు దైనంపల్లి ప్రవీణ్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి 105వ ర్యాంక్ సాధించారు. ఆయనకు మల్టిజోన్-1లో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (DSP) పదవి కేటాయించబడింది. ప్రస్తుతం యూపీఎస్సీ మెయిన్స్ రాసిన ప్రవీణ్ గారు, ఆ ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రెండింటిలోనూ సత్తా చాటుతున్న ఆయన విజయంతో కుటుంబ సభ్యులు, మిత్రులు, జిల్లా ప్రజలు గర్వపడుతున్నారు. ప్రవీణ్ దైనంపల్లి యొక్క విజయానికి పెద్దఎత్తున అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. సమాజానికి సేవ చేయాలన్న తపనతో ఆయన ఇంకా ఉన్నతస్థాయిలో ఎదగాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.

# ఆత్మకూరులో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమం





**ఆత్మకూర్ సెప్టెంబర్ 25(పీసీడబ్ల్యూ న్యూస్):** ఆత్మకూరు మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి గారు ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ – “పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గారు జనసంఘ వ్యవస్థాపకులలో ఒకరుగా భారతీయ జనతా పార్టీకి మూల సిద్ధాంతమైన ఏకాత్మ మానవతావాదంను ప్రపంచానికి పరిచయం చేశారు. సమాజంలోని అసమానతలను రూపుమాపడానికి అంత్యోదయ సిద్ధాంతాన్ని ప్రవచించిన నవభారత రూపశిల్పి ఆయన. అంత్యోదయ అంటే చివరి పేదవాడి వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడం. ఈ సిద్ధాంతాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోంది. సాధారణ జీవితం గడిపి, ఉన్నత ఆశయాలను ఆచరించిన మహనీయుడు ఉపాధ్యాయ గారి ఆశయాలు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకం” అని అన్నారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, కిసాన్ మోర్చా ని.వర్గ కోకన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు పీసాల సాంబయ్య, బూత్ అధ్యక్షులు బూర దశరథం, కుక్కల కుమారస్వామి, బయ్య శ్రీనివాస్, భయ్యా బిక్షపతి, గుండెబోయిన రఘుపతి, టెంకురాల రామారావు, పెరుమాండ్ల కోర్నేలు, బరుపట్ల శ్రీశైలం, కోగిల కొమరయ్య, కుక్కల రమేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉప-స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం... వరంగల్ కోట






**హన్మకొండ,సెప్టెంబర్ 25(పీసీడబ్ల్యూ న్యూస్):** ఎస్.ఆర్. యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో, పురావస్తు విభాగం (హైదరాబాద్ సర్కిల్) సహకారంతో, 25 సెప్టెంబర్ 2025న వరంగల్ కోట ప్రాంగణంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. 50 మంది ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు ఉత్సాహ భరితంగా పాల్గొని, ఈ చారిత్రక స్మారక కట్టడాన్ని శుభ్రపరిచే కార్యక్రమంలో తమ కృషిని సమర్పించారుఈ కార్యక్రమానికి పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య ముఖ్య అతిథిగా విచ్చేసారు. అలాగే పురావస్తు విభాగానికి చెందిన ప్రముఖ అధికారులు హాజరై ఈ వేడుకకు మరింత గౌరవాన్ని చేకూర్చారు: డా. నిహిల్దాస్ ఎన్ – సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్ డా. హెచ్.ఆర్. దేశాయి – డిప్యూటీ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్ డా. రోహిణి పాండే అంబేకర్ – అసిస్టెంట్ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్కె. కృష్ణ చైతన్య – అసిస్టెంట్ సూపరింటెండింగ్ ఆర్కియాలజికల్ ఇంజనీర్పి. కిశోర్ కుమార్ రెడ్డి – అసిస్టెంట్ సూపరింటెండింగ్ ఆర్కియాలజికల్ ఇంజనీర్ డా. ఈశారపు సాయి కృష్ణ – అసిస్టెంట్ ఆర్కియాలజిస్ట్ ఎం. మల్లేశం – కన్జర్వేషన్ అసిస్టెంట్ రాజేశ్వరి జూపల్లి – జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు. ఈ సందర్భానికి ఎస్.ఆర్. యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. కో..ఆర్డినేటర్ డా. కె. రవీందర్ ప్రత్యేకంగా ఆహ్వానించబడ్డారు. ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ల కృషిని అభినందిస్తూ, అధికారులు స్వచ్ఛత, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణలో విద్యార్థులు తీసుకుంటున్న చొరవను ప్రశంసించారు. అలాగే సమాజ అభివృద్ధి, దేశ నిర్మాణంలో విద్యార్థులు నిరంతరం చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు. తదనంతరం వాలంటీర్లు క్లీనర్, గ్రీనర్, హెల్దియర్ సొసైటీ కోసం తమ వంతు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.



# మైనారిటీల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం...

- నియోజకవర్గ వ్యాప్తంగా మసీదులో కమ్యూనిటీ హాల్,కబరిస్తాన్,శాదిఖానలకు నిధులు మంజూరు
- సంతోషాన్ని వ్యక్తం చేస్తున్న మైనారిటీ సోదరులు



**హుజురాబాద్,సెప్టెంబర్25(పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని,ఏళ్లుగా ఎదురు చూస్తున్నటువంటి అభివృద్ధి పనులకు ఇప్పుడు మోక్షం లభిస్తుందని దానికి సహకరించిన ప్రణవ్ బాబు కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు హుజూరాబాద్ మైనారిటీ సోదరులు.బుధవారం రోజున హుజూరాబాద్ పట్టణంలో బోర్నపల్లిలో గల శాదిఖాన కమ్యూనిటీ హాల్ పది లక్షల రూపాయలు,హుజూరాబాద్ మండల పరిధిలోని కందుగుల కమ్యూనిటీ హాల్ కు పది లక్షలు,పెద్ద పాపయ్యపల్లి కబరిస్తాన్ ప్రహరీ గోడకు అయిదు లక్షలు,వీణవంక మండలం చల్లూరు గ్రామంలో గల హసీర్ ఖానాకు నాలుగు లక్షలు అన్ని మొత్తం కలిపి 29 లక్షల విలువ చేసే నిధులను ఎస్డిఫ్ ఫండ్ ద్వారా ప్రణవ్ బాబు మంజూరు చేపించారని వారికి, జిల్లా మంత్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు,అనంతరం ప్రణవ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ ఇవ్వడమే కాకుండా వాటిని ఆచరణలో పెడుతున్నారనీ అన్నారు.ఈ కార్యక్రమంలో2వ వార్డు అధ్యక్షులు ముఖీద్ తో కాలనీవాసులు పాల్గొన్నారు.

# గొప్ప మానవతావాది దీన్ దయాళ్...

- అంత్యోదయ సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయకు ఘన నివాళి అర్పించిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- ఖాదీ వస్త్రాలు కొనుగోలు చేసిన కేంద్ర మంత్రి





**కరీంనగర్,సెప్టెంబర్25(పీసీడబ్ల్యూ న్యూస్):**"కొందరు మరణించే వరకు జీవిస్తారు. కొందరు మరణించాక కూడా జీవిస్తూనే ఉంటారు. రెండో కోవకు చెందిన గొప్ప వ్యక్తి, మానవతావాది పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ. నవజ్యోల భారత మహానాయకుడు. మహోన్నతమైన ఈ శతాబ్దపు రుషి. గొప్ప రచయిత. పాత్రికేయుడు. రాజనీతిజుడు. ఏకాత్మతా మానవతా సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన మహోన్నతుడు."అని శ్లాఘించారు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్. ఈరోజు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఖాదీ వస్త్రాలను కొనుగోలు చేశారు. అనంతరం దీన్ దయాళ్ సేవలను స్మరిస్తూ ప్రకటన విడుదల విడుదల చేశారు. "ఈ దేశంలో భోజనం లేకుండా ఏ ఒక్కరూ అలమటించకూడదనే ఉద్దేశంతో అంత్యోదయ సిద్ధాంతాన్ని తీసుకొచ్చిన మహనీయుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ. అధికారమే పరమావధిగా కాకుండా సేవే లక్ష్యంగా రాజకీయాలను కొనసాగించాలని చెప్పిన గొప్ప వ్యక్తి"అని కొనియాడారు. దేశ రక్షణ కోసం నిరంతరం సిద్ధంగా ఉండాలని భారత సైన్యంతోపాటు జన సంఘ్ కార్యకర్తలను కూడా పాకిస్తాన్ తో జరిగిన యుద్ధానికి పంపిన గొప్ప దేశభక్తుడు దీన దయాళ్ అని పేర్కొన్నారు.



# భవితశ్రీ చిట్ ఫండ్ చైర్మన్ గుండా ప్రకాష్ రావు అరెస్ట్

- ఇన్స్పెక్టర్ మచ్చ శివ కుమార్

**హన్మకొండ,సెప్టెంబర్ 25(పీసీడబ్ల్యూ న్యూస్):**హన్మకొండ లోని కాకాజీ కాలనీ లో భవితశ్రీ చిట్ ఫండ్ ఆఫీసు యందు పరకాలకు చెందిన వంగల పరమానందం తండ్రి: రత్నయ్య అను అతడు 4 చిట్టీలు వేసినాడు రెండు 50 లక్షల చిట్టీలు, ఒకటి 20 లక్షల చిట్టి, మరియు ఇంకొకటి 2 లక్షల చిట్టీలు కట్టినాడు. ఇట్టి చిట్టిల కాల పరిమితి 2021 వ సంవత్సరములో ముగిసినవి. తన చిట్టిల కాల పరిమితి పూర్తి అయినందున, సదరు చిట్టిల డబ్బులు తనకి ఇవ్వమని ఆఫీస్ వద్దకు వెళ్లి తనకు రావలసిన మొత్తం చిట్టి డబ్బులు నగదు రూ. 1,07,26,518/- . అడుగగా అట్టి డబ్బులను మూడు దఫాలుగా చెల్లిస్తామని చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ తనకి ఇస్తామని చెప్పినారని అప్పటి నుండి వంగల పరమానందం అనేకమార్లు భవిత శ్రీ చిట్ ఫండ్ ఆఫీసు కి వెళ్లి తనకు రావలసిన డబ్బులు అడుగు చుండగా తన హెచ్డిఎఫ్సి బ్యాంక్ ఎకౌంటు కి రూ. 37,50, 000/- రూ.లు ట్రాన్స్ఫర్ చేసినారు, తనకి ఇంకా రూ.1,23, 39,768/- రావలసిన మిగతా డబ్బుల కోసం హెడ్ ఆఫీసు కి ఎప్పటికీ వస్తుండగా తనకు డబ్బులు చెల్లించకుండా వాయిదా వేస్తూ వచ్చినారు దాంతో పరమానందం గత సంవత్సరం 2024 లో చైర్మన్ గుండా ప్రకాష్ రావు మరియు మేనేజింగ్ డైరెక్టర్ తాటిపల్లి శ్రీనివాస్ ల పై హనుమకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయబడింది దాంతో దర్యాప్తు చేపట్టిన హనుమకొండ పోలీసులు గురువారం గుండా ప్రకాష్ రావు తండ్రి: రాజమౌళి, వయసు: 73 సంవత్సరములు, వృత్తి: వ్యాపారం, చిరునామా: ఇం.నెం. 12-2-90, పిన్నవారి వీధి, వరంగల్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగినది.

# స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయండి దేశాభివృద్ధికి పాటుపడండి...

- ప్రజలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు.
- స్వరాజ్ ట్రాక్టర్లను పంపిణీ చేసిన కేంద్ర మంత్రి.
- జీఎస్టీ సంస్కరణలతో ఒక్కో ట్రాక్టర్ పై రూ.40 నుండి 80 వేలదాకా ఆదా అవుతోందని రైతుల సంతోషం.
- జీఎస్టీతో సేల్స్ బాగా పెరిగాయంటున్న డీలర్స్ అసోసియేషన్.







**కరీంనగర్,సెప్టెంబర్25(పీసీడబ్ల్యూ న్యూస్):** స్వదేశీ వస్తువులనే వాడాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. మన దేశంలో తయారు చేసిన వస్తువులు కొనుగోలు చేయడం ద్వారా స్థానిక కంపెనీలు, చిన్నతరహా వ్యాపారాలు బలపడతాయని, ఉద్యోగావకాశాలు పెరుగుతాయని తెలిపారు. స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని, డబ్బు దేశంలోనే చలామణి అవుతుందని పేర్కొన్నారు. స్వయం సమృద్ధి చెందిన దేశంగా (ఆత్మ నిర్భర భారత్) అభివృద్ధి చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సంపూర్ణ మద్దతివ్వాలని కోరారు. జీఎస్టీ సంస్కరణల ఫలితంగా 'స్వరాజ్ సంస్థ' ట్రాక్టర్ ధర రూ.40 వేల నుండి రూ.80 వేల వరకు తగ్గిన నేపథ్యంలో పలువురు రైతులు వాటిని కొనుగోలు చేశారు. స్వరాజ్ ట్రాక్టర్స్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు ఆయా ట్రాక్టర్లను కేంద్ర మంత్రి చేతుల మీదుగా రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఆయా రైతులతో, డీలర్స్ తో మాట్లాడి ఒక్కో ట్రాక్టర్ పై ఎంత ధర తగ్గిందని ఆరా తీశారు. జీఎస్టీ సంస్కరణలవల్ల తాను కొన్న ట్రాక్టర్ ధర రూ.10 లక్షల 50 వేలు ఉండగా, ప్రస్తుతం రూ. 9 లక్షల 80 వేలకే వచ్చిందని తద్వారా రూ.70 వేలు ఆదా అయ్యాయని మక్కపల్లికి చెందిన రైతు అఖిల్ చెప్పారు. మానకొండూరు మండలం లింగాపూర్ కు చెందిన అనిల్ కుమార్ అనే రైతు మాట్లాడుతూ జీఎస్టీ వల్ల తనకు రూ.50 వేలు ఆదా అయ్యిందన్నారు. నుస్తులాపూర్ కు చెందిన వెంకటేశ్ యాదవ్ మాట్లాడుతూ తాను ట్రాక్టర్ కొనడంవల్ల రూ.50 వేలు ఆదా అయ్యిందన్నారు. స్వరాజ్ ట్రాక్టర్ డీలర్ వెంకట్ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో స్వరాజ్ కు చెందిన వివిధ రకాల ట్రాక్టర్లు ఒక్కో దానిపై సగటున రూ.40 నుండి రూ.80 వేలదాకా తగ్గింపు జరిగిందన్నారు. తద్వారా ట్రాక్టర్స్ సేల్స్ బాగా పెరిగాయని, రైతులు కూడా చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా వారంతా కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ జీఎస్టీవల్ల కలుగుతున్న ప్రయోజనాలను మీ చుట్టుపక్కలనున్న వారందరికీ వివరించాలని వారిని కోరారు.

# రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థ...

- 100 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న తరుణంలో ఆర్ఎస్ఎస్ పంచ పరివర్తన్ దిశలో ముందు కొనసాగుతుంది.
- ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ గుత్తికొండ రాజశేఖర్ జి...





**కరీంనగర్ జిల్లా,సెప్టెంబర్25(పీసీడబ్ల్యూ న్యూస్):** పరమ పూజనీయ డాక్టర్ కేశవరామ్ బలీరామ్ హెడ్గేవార్ 1925లో మహారాష్ట్రలోని నాగపూర్ లో కేవలం పది మందితో ప్రారంభించిన రాష్ట్రీయ స్వయంసేవ సంఘ్ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఆవిర్భవించిందని ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ గుత్తికొండ రాజశేఖర్ జి అన్నారు. గురువారం రోజున తిమ్మాపూర్ ఖండ పర్ల పల్లి లో ఆర్ఎస్ఎస్ విజయదశమి ఉత్సవం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ 1925 నుండి 2025 ఏళ్ల ఆర్ఎస్ఎస్ ప్రస్థానం పూర్తిగా దేశసేవకోసమే కొనసాగిందన్నారు. భారతీయ చరిత్ర, సంస్కృతి, సాంప్రదాయాలను రక్షించడానికి, దేశ పరం వైభవ స్థితి కోసం ఆర్ఎస్ఎస్ వందేళ్ల గా పనిచేస్తుందన్నారు. దేశంలో ఏ ప్రకృతి విపత్తులు, అనుకోని ప్రమాదాలు సంభవించిన ముందుకు వచ్చి ప్రజలకు సేవ చేసిన ఏకైక సంస్థ ఆర్ఎస్ఎస్ యే అన్నారు. ప్రస్తుతం ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పంచ పరివర్తన్ దిశలో సంఘం ప్రయాణాన్ని మొదలుపెట్టిందన్నారు. అందులో భాగంగా కుటుంబ ప్రబోధన్, పర్యావరణం, సామాజిక సమరత, స్వదేశీ, పౌర నియమాలు / బాధ్యత లు అనే అంశాలతో ముందు కొనసాగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీ జి బి పర్లపల్లి శాఖ మేనేజర్ గుగులోతు తిరుపతి మాట్లాడారు. ,ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ఖండ కార్యవాహ ఆవుల కుమార్ జి, ఆర్ఎస్ఎస్ బాధ్యులు నర్సింగ్ జి, పర్లపల్లి ఉపఖండ ప్రముక్ బుడిగే రమేష్ జి తదితరులు పాల్గొన్నారు.

# కీర్తి పురస్కారం అందుకున్న రచయిత్రి వురిమళ్ల సునంద



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ప్రముఖ రచయిత్రి వురిమళ్ల సునంద తెలుగు యూనివర్శిటీ ప్రకటించిన కీర్తి పురస్కారాన్ని అందుకున్నారు. హైదరాబాద్‌లోని నందమూరి తారక రామారావు కళామందిరంలో ఆచార్య వెలుదండ నిత్యానందరావు అధ్యక్షతన బుధవారం సాయంత్రం జరిగిన పురస్కారాల ప్రదానోత్సవ సభలో యూనివర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు, పట్టణ పర్యావరణ ప్రాంతీయ అధ్యయన కేంద్రం పూర్వ సంచాలకులు ఎస్.భూపతిరావు, ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రదాత భైరగోని శ్రీనివాస్ గౌడ్, అసిస్టెంట్ డైరెక్టర్ విస్తరణ సేవా విభాగం రింగు రామమూర్తి చేతుల మీదుగా సునంద కీర్తి పురస్కారాన్ని అందుకున్నారు. ఉత్తమ ఉపాధ్యాయ విభాగంలో సునందకు పురస్కారం ప్రకటించారు. ఇటీవలనే భద్రాది జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు అందుకున్నారు

# ప్రయాణికులకు శుభవార్త దసరాకు ప్రత్యేక స్కీమ్

**ఆర్టీసీ బస్సులో ప్రయాణించండి బహుమతులు పొందండి: డిపో మేనేజర్ ప్రశ్న లక్ష్మి**



**నర్సంపేట సెప్టెంబర్ 25(పీసీడబ్ల్యూ న్యూస్):** ఆర్టీసీ బస్సులో ప్రయాణించండి బహుమతులు పొందండి గురువారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు బతకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రయాణికుల కోసం ప్రత్యేక లక్కీడ్రా స్కీం నిర్వహిస్తోందని నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ గురువారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఈనెల 27 నుంచి అక్టోబర్ 6 వరకు ఆర్టీసీ సెమీడీలక్స్, డీలక్స్, మెట్రో డీలక్స్, సూపర్ లగ్జరీ, లహరి, అన్ని ఏసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణి కులు తమ టికెట్ పైన పేరు, ఫోన్ నెంబర్, చిరునామా రాసి నర్సంపేట బస్టాండ్ లో ఏర్పాటు చేసిన బాక్స్ లో వేయాలన్నారు. అక్టోబర్ 8వ తేదిన ప్రాంతీయ కార్యాలయంలో జిల్లా స్థాయి అధికారుల సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించబడుతుందన్నారు. ముగ్గురు విజేతలను ఎంపిక చేసి నగదు బహుమతులు అందజేస్తారు. మొదటి బహుమతి రూ.25వేలు, రెండో బహుమతి రూ. 15వేలు, మూడో బహుమతి రూ.10 వేలు నగదు రూపంలో అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ఆర్టీసీ ప్రయాణి కులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ సూచించారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- ములుకనూరు రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల ను పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హన్మకొండ సెప్టెంబర్ 25(పిసిడబ్ల్యు న్యూస్):** అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయనున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు లోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 69 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా లబ్ధిదారులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. అదేవిధంగా మొదటి విడతలో అత్యంత నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని, వివిధ దశల్లో ఇండ్ల నిర్మాణాలు ఉన్నాయన్నారు. రెండో విడతలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేయనుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకుంటే వాటిని స్వీకరించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, తదితర సంక్షేమ పథకాలను ప్రజా పాలన ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, భీమదేవరపల్లి, వేలేరు తహసిల్దార్లు రాజేష్, కోమినీ, ఇతర అధికారులు పాల్గొన్నారు. **కొత్తపల్లిలో సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్** కొత్తపల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టం ను రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం సాయంత్రం ప్రారంభించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, ఆర్డీవో రాథోడ్ రమేష్, విద్యుత్ శాఖ అధికారుల సమక్షంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ స్విచ్ ఆన్ చేసి సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించారు. అనంతరం విద్యుత్, రహదారుల శాఖ అధికారులతో మంత్రి మాట్లాడారు.

# సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



**పరకాల,సెప్టెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పరకాల పట్టణ కేంద్రంలోని దామెర చెరువు వద్ద జరుగనున్న సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి అవసరమైన అన్ని సౌకర్యాలను సమయానికి అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనే ఉత్సవం కావున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

## దేవి నవరాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చింత





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి పట్టణంలోని శాంతినగర్ కల్వకుంట రోడ్డులో శ్రీ పంచముఖి హనుమాన్ సాహితి రాజరాజేశ్వర దేవాలయంలో శ్రీ దేవి నవరాత్రి ఉత్సవములు సందర్భంగా కసిని చంద్రకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి ,మధుసూదన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, విటల్ నరసన్న ,పరశురాం తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ టీచర్ల సమస్యల పరిష్కారానికి వెళ్లే సిఐటియు నాయకులు ముందస్తు అరెస్ట్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** అంగన్వాడి టీచర్ల ఆయాల సమస్యల పరిష్కారం కోసం చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి వెళ్తున్న టీచర్లను అరెస్టు చేయడం సిఐటియు పటాన్చెరు ఏరియా కమిటీ ఖండిస్తున్నది.సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు మాట్లాడుతూ నేడు సిఐటి యూ ఆధ్వర్యంలో చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి వెళ్తున్న టీచర్లను ఆయాలను పటాన్చెరు, రామచంద్రపురం, కొల్లూరు, జిన్నారం, అమీన్పూర్ పోలీస్ స్టేషన్లో చలో కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తుగా అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఉదయం 6 గంటల నుండి అంగన్వాడీ టీచర్లు ఆయా ల ఇంటి వద్దకు వెళ్లి అదుపులోకి తీసుకోవడం సరైన పద్ధతి కాదని అన్నారు. ప్రీ ప్రైమరీ పి ఎం శ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించాలని అన్నారు.అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలకు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పెండింగ్లో ఉన్న వేతనాలు, టీఏడీఏలు ఇవ్వాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలను రాష్ట్రవ్యాప్తంగా మరింత తీవ్రతనం చేశామని హెచ్చరించడం జరిగింది.

## స్నేహ చికెన్ షాప్ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొన్న మాదిరి ప్రిథ్వీరాజ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్‌చెరు నియోజకవర్గం, తెల్లపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం గ్రామంలో నూతనంగా ప్రారంభమైన స్నేహ చికెన్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు, MDR ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ దుకాణ యజమానిని అభినందిస్తూ, వ్యాపారం విజయవంతంగా అభివృద్ధి చెందాలని, ప్రజలకు నాణ్యమైన ఉత్పత్తులు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పటాన్చెరు సీనియర్ నాయకులు తులసిదాస్ తదితరులు పాల్గొన్నారు. కొత్త వ్యాపారారంభానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, విజయవంతమైన భవిష్యత్తు కోసం ఆకాంక్షిస్తున్నాము అని ప్రిథ్వీరాజ్ అన్నారు.



# పలు కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన పట్లోళ్ల ఆదిత్య రెడ్డి

- పోచారం గ్రామంలో స్నేహ చికెన్ షాపు ప్రారంభోత్సవం





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోని పోచారం గ్రామంలో స్నేహ చికెన్ షాపును విజయ్, సురేష్ ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటు చేశారు. గురువారం జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆదిత్యరెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి వ్యాపారాలు ప్రారంభించడం ఎంతో అవసరమని, వీటివల్ల స్థానికులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని పేర్కొన్నారు. యువత స్వయం ఉపాధి ద్వారా ఎదిగితే సమాజ అభివృద్ధికి దోహదం చేస్తుందని సూచించారు. గ్రామస్థులు, యువత, స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొని షాపు ప్రారంభోత్సవాన్ని ఘనంగా విజయవంతం చేశారు. **ఐనోల్ గ్రామంలో ధోతి ఫంక్షన్ వేడుకకు హాజరైన ఆదిత్యరెడ్డి.** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలో గల ఐనోల్ గ్రామంలోని ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్ లో గురువారం జరిగిన శ్రీకర్ రెడ్డి దొతి సెరోమనీ కార్యక్రమానికి నరేందర్ రెడ్డి ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి హాజరయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన ఆదిత్యరెడ్డి, శ్రీకర్ రెడ్డిని ఆశీర్వదించి కుటుంబ సభ్యులను అభినందించారు. గ్రామస్తులు, బంధుమిత్రులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరై దొతి వేడుకను ఆనందంగా జరుపుకున్నారు. ఆదిత్యరెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి సాంప్రదాయ కార్యక్రమాలు గ్రామీణ జీవన విధానానికి అద్దం పడతాయని, యువతరం మన సంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు.


# ఇందిరమ్మ రాజ్యంలో మహిళలను అక్రమంగా అరెస్టు చేస్తారా....!

**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకపోతే పోరాటాలను ఉధృతం చేస్తాం..?**

**అక్రమ అరెస్టులపై ఉన్న దృష్టి రాష్ట్ర ప్రభుత్వానికి సమస్యలపై ఎందుకు లేదు.?**

**ప్రజా పాలన అంటే అక్రమ అరెస్టులా...?**

**సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి సాయిలు డిమాండ్.**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకపోతే పోరాటాలను ఉధృతం చేస్తాం అని సిఐటియు జిల్లా కార్యదర్శి జి సాయిలు డిమాండ్ చేశారు.తమ హక్కుల పోరాటానికి చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్లను అక్రమంగా అరెస్టు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజలు ప్రజా నాయకులు పార్టీలకతీతంగా ఈ అక్రమ అరెస్టులను ఖండించండి అని పిలుపునిచ్చారు. ఈ అక్రమ అరెస్టులపై ఉన్న అక్రమ అరెస్టులపై ఉన్న దృష్టి,రాష్ట్ర ప్రభుత్వానికి సమస్యలపై ఎందుకు లేదు-?ప్రజా పాలన అంటే అక్రమ అరెస్టులా అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి సాయిలు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి అన్నారు. ఈరోజు సీఐటీయూ నాయకులను అక్రమంగా ఉదయం 4 గంటల నుండి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో దిగ్బంధించడం చాలా దారుణం అని అన్నారు అక్రమంగా అరెస్టు అయిన అంగన్వాడి టీచర్లను వెంటనే విడుదల చెయ్యాలి వాళ్లు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేనిపక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం పైన పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని వాళ్ళు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# అరెనే లైఫ్ సైన్స్ పరిశ్రమలో గాయపడ్డ కార్మికులకు కార్పొరేట్ వైద్యం అందించాలి

**డిమాండ్ చేసిన సిఐటియు కార్యదర్శి అతి మేల మాణిక్**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం సిద్ధాపూర్ లో గల అరెనే లైఫ్ సైన్స్ పరిశ్రమలో కెమికల్ లీకై నలుగురు కార్మికులు తీవ్రంగా గాయపడి సంగారెడ్డిలోని బాలాజీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన తెలుసుకున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు న్యాయవాది సుభాష్ సిఐటియు నాయకులు వంశీ బాలాజీ హాస్పిటల్ లో కార్మికులను పరామర్శించారు.. డాక్టర్ శ్రీధర్ గాయపడిన కార్మికులను చూసి వారి పరిస్థితిని బట్టి హైదరాబాద్ తరలించాలని సూచించారు..ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ గాయపడిన కార్మికులకు కార్పొరేట్ వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.గాయపడ్డ కార్మికులు శివారెడ్డి శ్రీనివాస్ దివాకర్ సింహాచలం వీరిలో ముగ్గురికి ముఖము చేతులు కాళ్ళు శరీర భాగాలు కాలిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. యాజమాన్యం వెంటనే స్పందించి కార్మికులను కార్పొరేట్ హాస్పిటల్ తరలించాలని, ప్రమాదానికి కారణమైన యాజమాన్యంపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తుందని అన్నారు.లేనిపక్షంలో పరిశ్రమలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు..



## దక్షిణాది క్రీడా పోటీలకు హాజరవుతున్న క్రీడాకారులకు 70 వేల రూపాయల ఆర్థిక సహాయం

- క్రీడాకారులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే జిఎంఆర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రతి విద్యార్థి జీవితంలో క్రీడలు భాగస్వామ్యం కావాలని నియోజకవర్గ పరిధిలోని క్రీడాకారుల అభివృద్ధికి అనునిత్యం అండగా నిలుస్తున్నామని పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గుమ్మడిదల మండల పరిధిలోని కానుకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఫాతిమా,కీర్తన,ఆకాంక్ష, లావణ్య, స్మితిక విద్యార్థులు ఇటీవల జరిగిన ఖేలో ఇండియా ఉషూ రాష్ట్ర స్థాయి పోటీలలో బంగారు, వెండి పతకాలు సాధించారు. త్వరలో తమిళనాడులో జరగనున్న సౌత్ జోన్ నేషనల్ పోటీలలో పాల్గొనేందుకు ఎమ్మెల్యే జిఎంఆర్ అండగా నిలిచారు.పటాన్చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో క్రీడాకారులను అభినందించడంతోపాటు 70 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. విద్యతోపాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు.. మండల కేంద్రాల్లో అన్ని వసతులతో స్టేడియాలు నిర్మిస్తున్నామని తెలిపారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని విద్యార్థులకు ఆర్థిక సహాయంతో పాటు అండగా నిలుస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయురాలు విజేత కుమారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, అశోక్, పరమేష్ యాదవ్, పెద్ద రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో సంగారెడ్డి నియోజకవర్గానికి రెండో స్థానం**

**నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటా...**

**14,28,500 రూపాయల చెక్కుల పంపిణీ**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేయడంలో సంగారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారి కృషితో రెండో స్థానంలో ఉంది.కొండాపూర్, కంది, సంగారెడ్డి టౌన్,సంగారెడ్డి మండలానికి చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ చేతుల మీదుగా సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం అందజేశారు.మొత్తం 61 చెక్కులు వాటి విలువ రూ.1428500. సదాశివపేట క్యాంపు కార్యాలయ ఆవరణలో సదాశివపేట పట్టణం, మండలానికి చెందిన మొత్తం 21 చెక్కులు వాటి విలువ 5,08,000.సీఎంఆర్ఎఫ్ చెక్కులు రావడానికి కృషిచేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ మధ్యవర్తులు లేకుండా నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరుకు దరఖాస్తు చేసుకోవాలి అని చెప్పారు. బి.ఆర్.ఎస్ పార్టీ కిఅధికారం లేకున్న తనను సంగారెడ్డి ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యను నా సమస్యగా భావించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలి కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైంది అని ఎద్దేవా చేశారు.అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బంది పెడుతూ మోసం చేసింది.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన జోష్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ లు కొండల్ రెడ్డి, పాండు పట్టణ కార్యదర్శి నర్సింలు, మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,విఠల్,చక్రపాణి, వివిధ మండలాల మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల పట్ల వివక్షత చూపించకూడదు..

- మహిళలను భాగస్వామ్యం చేస్తేనే దేశం పురోగతి.
- మహిళలపై హింసను వ్యతిరేకించాలి
- స్త్రీ, పురుషుల సమానత్వం భావన తేవాలి
- సిఐటియు బతుకమ్మ సంబరాలలో వక్తలు
- ఇష్టా కాలేజీ ప్రిన్సిపాల్ తులసి, సిఐటియు నేత కే రాజయ్య





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు జరిగాయి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇష్టా కాలేజ్ ప్రిన్సిపల్ తులసి, సిఐటియు నేత కే రాజయ్య, రజిత, నర్సింగ్ కాలేజ్ లెక్చరర్ రత్నకుమారి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పురుషుల సమానత్వం సాధించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని వారు అన్నారు, మహిళల పట్ల వివక్షత కూడదని, మహిళలపై చిన్న చూపు చూయించకూడదని వారు అన్నారు, మహిళల మీద రోజు రోజుకు హింస పెరుగుతుందని, దీనిని ప్రభుత్వాలు అరికట్టాలని వారు అన్నారు. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తున్నారని, ఈ శాతం ఇంకా బాగా పెరగాలని వారు ఆశించారు. మహిళల అభివృద్ధికి పాలకులు సహకరించాలని అన్నారు, మహిళల పట్ల వివక్షత భావన పోవాలని, స్త్రీ పురుషులు సమానం అనే భావన తేవాలని, ఈ భావన పాలకులే కల్పించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పటాన్చెరువు డివిజన్ సిఐటియు నాయకులు నాగేశ్వరరావు, హైమావతి, దుర్గ, వీరమని, పద్మ తదితరులు పాల్గొన్నారు..

# ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**వైభవంగా కలెక్టరేట్‌లో 'అట్ల బతుకమ్మ' వేడుకలు..**

**కలెక్టరేట్‌లో నిర్వహించిన అట్ల బతుకమ్మ సంబరాలలో పాల్గొని, మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా జరుపుకొనే బతుకమ్మ, ప్రకృతిని పూజించే గొప్ప పండుగ అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్లో ఐదవ రోజు 'అట్ల బతుకమ్మ' సందర్భంగా కలెక్టరేట్ లోని వివిధ శాఖల మహిళా అధికారులు, ఉద్యోగుల ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ బతుకమ్మ వేడుకలలో కలెక్టరేట్లోని వివిధ శాఖలలో ఉన్న మహిళలంతా కలిసికట్టుగా పాల్గొన్నారు. ముందుగా గౌరమ్మ తల్లికి పసుపు, కుంకుమ, పూలతో పూజించారు. కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఆట పాటలతో సందడి చేసిన మహిళలు, ఉద్యోగులతో జిల్లా కలెక్టర్ కలిసి ఆడి వారిని ఉత్తేజపరిచారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించుకుంటున్న బతుకమ్మ పండుగలో తొమ్మిది రోజులు రకరకాలుగా గౌరమ్మను కొలుచుకొంటూ, కలిసి కట్టుగా అందరూ ఒకేచోట చేరి ఆడుతూ, పాడుతూ బతుకమ్మను పూజించుకొంటారని అన్నారు. ఉద్యోగులు, సిబ్బంది అందరూ బతుకమ్మ సంబరాలలో పాల్గొని గౌరమ్మను కొలిచి ఆట, పాటలతో సందడి చేసారు. ఈ వేడుకలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, సివిల్ సప్లయ్ శ్రీలత, బీసీ సంక్షేమ అధికారి జ్యోతి, తహసీల్దార్లు అరుణ, శ్వేత, సునీల్ రెడ్డి, శ్రీరాం, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసరావు, కేర్ టేకర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు ఉప్పల్ ఎక్స్ రోడ్ నుండి తొర్రూరు బస్సుల సమయ సూచిక

**ఉప్పల్ ఎక్స్ రోడ్డు నుండి మోత్కూర్ ద్వారా తొరూరు చేరుటకు....**





**తొర్రూరు ప్రతినిధి, సెప్టెంబర్ 25(పీసీడబ్ల్యూ న్యూస్):** దసరా సెలవుల నేపథ్యంలో వివిధ ప్రాంతాల నుండి బయలుదేరి ఉప్పల్ ఎక్స్ రోడ్ ద్వారా వయా మోత్కూర్ , తొర్రూరు చేరుటకు సూపర్ లగ్జరీ, రాజధాని, సూపర్ ఎక్స్ప్రెస్ టీజీఎస్ ఆర్టీసీ ఉప్పల్ ఎక్స్ రోడ్ నుండి తొర్రూరు బయలుదేరే బస్సుల సమయ వేళలు. ఈ బస్సులన్నీ గతం నుండి నడుస్తున్నవే దసరా సెలవులనేపథ్యంలో ప్రయాణికులకు పి సి డబ్ల్యూ న్యూస్ జర్నలిస్టు అందిస్తున్న సమాచారం. డిపో అధికారులు వెల్లడించినవి మాత్రమే. ఉప్పల్ ఎక్స్ రోడ్ నుండి సూపర్ లగ్జరీ బస్సుల సమయాలను గమనించండి. ఉదయం 4:30, 5:30, 6:30 ,7. 00, 8.00,8.50,9.20,9. 40,10.20, పగలు2.00,2.20,2.50,3.20, సాయంత్రం 4.00,4.20,4. 50,5.20, 5.50, ఇవి సూపర్ లగ్జరీ బస్సులు సమయాలు. ఉప్పల్ ఎక్స్ రోడ్ నుండి రాజధాని బస్సుల సమయ వేళలు. తెల్లవారుజాము 4:00 గంటలకు, ఉదయం 11.00, పగలు 1. 20, సాయంత్రం 6:45.ఉప్పల్ ఎక్స్ రోడ్డు నుండి తొర్రూరు వయా మోత్కూర్ ద్వారా నడిచే మహిళ ఆధార్ కార్డు బస్సుల సమయం( ఎక్స్ప్రెస్ బస్సులు). తెల్లవారుజాము 4:30 నుండి మొదటి బస్సు 12:45 వరకు బస్సులు, పగలు 1.00 నుండి 3. 40 వరకు సాయంత్రం4.00 నుండి రాత్రి 7:30 కి చివరి బస్సు పూర్తి వివరాల కొరకు తొరూరు బస్సు పాయింట్ వద్ద ఉన్న కంట్రోలర్ ను అడిగి సమాచారం తెలుసుకోండి.

# తొర్రూరు టిజిఎస్ ఆర్టిసి డిపోలో మహిళా కండక్టర్ల బతుకమ్మ సంబరాలు

**● డిఎం,ఎస్‌టిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలు ● అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన మహిళ కండక్టర్లు.**







**తొర్రూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 25(పిసీడబ్ల్యూ న్యూస్):** వినాయక చవితి మొదలు కొని బొడ్డెమ్మ, బతుకమ్మ సంబరాలను మహిళలు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. వినాయక చవితి ప్రతి ఒక్కరి పండుగ కాగా బొడ్డెమ్మ పండుగ కేవలం వివాహం కాని యువతులు మాత్రమే జరుపుకునే పండుగ. బొడ్డెమ్మ పండుగ వివాహం కాని యువతులు మంచి భర్త దొరకాలని సుఖ సంతోషాలతో తన జీవితం ఆనందమయంగా సాగాలని కోరుకుంటూ 9 రోజులు పండుగను జరుపుకుంటారు. బొడ్డెమ్మ పండుగ అనంతరం వచ్చేది బతుకమ్మ సంబరాలు ఒక్కొక్క పువ్వేసి చందమామ ఒక్క జాము ఆయే చందమామ అంటూ ప్రారంభమైన ఈ పాటతో బతుకమ్మ సంబరాలను ప్రారంభిస్తారు. తంగేడు పూలు, గునుగు పూలు, గుమ్మడి పూలు, బంతిపూలు, సీత జడ పూలు లతో బతుకమ్మను తయారుచేసి వారికి వచ్చిన పాటలతో చప్పట్లు కొట్టుకుంటూ బతుకమ్మల చుట్టూ ఆడుతూ కోలాటాలతో గ్రామానికి దగ్గరలో ఉన్న చెరువు లేదా కాలువల దగ్గరికి వెళ్లి బతుకమ్మ సంబరాలను అత్యంత వైభవంగా జరుపుకుంటారు మహిళలు. అందులో భాగంగానే వరంగల్ రీజనల్ లోని తొర్రూరు టీజీఎస్ ఆర్టీసీ బస్ డిపోలో డి ఎం పద్మావతి, ఎస్టిఐ రజిత, ఆధ్వర్యంలో మహిళా కండక్టర్లు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ప్రతినిత్యం ఎంతో బిజీగా ఉండే మహిళా కండక్టర్లకు ఒకరోజు ఊరటగా డిపోలో సంబరాలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని మహిళ కండక్టర్లు పి సి డబ్ల్యూ న్యూస్ జర్నలిస్టుకు విన్నవించారు. మహిళా కండక్టర్ల బతుకమ్మ సంబరాలలో డిపో అధికారులు, సిబ్బంది వారికి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. డి ఎం పద్మావతి, ఎ స్టి ఐ రజిత డిపోలో అందరికీ కలుపుగోలుగా ఉంటూ ఆప్యాయంగా పలకరిస్తారని మహిళా కండక్టర్ లందరూ బతుకమ్మ సంబరాలకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. డి ఎం పద్మావతి మహిళా కండక్టర్ లందరికీ పేరుపేరునా సంబరాలను ఘనంగా నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులకు ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన

**● వరికి బదులుగా ఆయిల్ పామ్ సాగు చెయాలి ● ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం ● బావులపంటల సాగు ఎకరానికి లక్షన్నర ఆదాయం**





**తొర్రూరు ప్రతినిధి, సెప్టెంబర్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లాలో గురువారం జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న నెల్లికుదురు, ఇనుగుర్తి, తొర్రూరు, పెద్దవంగర మండలాలలోని పలు గ్రామాలు సందర్శించి రైతులకు పంట మార్పిడి ద్వారా ఆయిల్ పామ్ సాగు చేయాలని సూచనలు ఇచ్చారు అలాగే మేలైన యాజమాన్య పద్ధతులను తెలిపారు. ప్రభుత్వం కల్పించే ఎకరానికి మొక్కలు, బిందు సేద్యం, యాజమాన్యం మరియు అంతర పంటలకు యాభై వేలు రాయితీ పొంది ఆయిల్ పామ్ తోటలు నాటాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రో ట్రే లో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి మానస, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారులు వెంకట్, నీరజ, రంజిత్, ఉద్యాన విస్తరణ అధికారి యాదయ్య, డ్రిప్ ఇరిగేషన్ కోఆర్డినేటింగ్ అధికారులు బి.అశోక్ ప్రసాద్ బాబు రైతులు సోంలా నాయక్, ఎనబోతుల నర్సయ్య, సలుగు శ్రీను, మరాటి మల్లేశం, ఎల్. లక్ష్మణ్, రాము, బుగ్గయ్య, పులి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌ను ఆకస్మికంగా తనిఖీ

**ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**







**మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 25(పి.సి.డబ్ల్యూ న్యూస్):** గురువారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, తో కలిసి పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ లోని క్యాజువాలిటీ, ఏఎంసీ, ఐసీయూ, గైనకాలజీ, జనరల్ మెడికల్ వార్డ్, అన్ని వార్డులు తిరుగుతూ ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు వివరాలు, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ రిజిస్టర్లను పరిశీలించారు. వైద్యం కోసం వచ్చే సామాన్య ప్రజలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా వైద్య సేవలు అందించాలని, పరిసరాలు వార్డులను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.సీజనల్ వ్యాధులు చికెన్ గున్యా, మలేరియా,టైఫాయిడ్, విష జ్వరాలు,తదితర వైద్య సమస్యలతో బాధపడుతూ వైద్యం కోసం వచ్చే వారికి వెంట వెంటనే పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారిని అడ్మిట్ చేసి వైద్య సేవలు అందించాలన్నారు.ప్రతి వార్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,ప్రధాన ఆసుపత్రి వద్ద నిత్యం అవుట్ పోస్ట్ సిబ్బంది ఉండాలని, ప్రజలకు, వైద్యులకు రక్షణగా పోలీస్ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని సూచించారు. పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, సిబ్బందికి హాస్పిటల్ వద్ద తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పీ తగు సూచనలు చేశారు.హాస్పిటల్లో పేషెంట్ల సహాయకుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు.హాస్పిటల్లో తీసుకుంటున్న చర్యల గురించి (ఇన్చార్జి) సూపరిటెంట్ డాక్టర్ జగదీశ్వర్ కలెక్టర్, ఎస్పీలకు వివరించారు.ఈ తనికెల్లో కలెక్టర్, ఎస్పీల వెంట (ఇన్చార్జి) సూపర్డెంట్ డాక్టర్ జగదీశ్వర్, వార్డుల వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

# డ్రగ్స్‌ను తరిమికొట్టండి..డ్రగ్స్ నిందితులను కఠినంగా శిక్షిస్తాం: అమీన్పూర్ సిఐ నరేష్

**● యువత జీవితాలను నాశనం చేసుకోవద్దు.. ● సిఐటీయు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య. ● విద్యార్థులు బాగా చదివి మంచి స్థాయికి ఎదగాలి. ● ఇష్ట విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్. ● ఇష్ట కాలేజీ సదస్సులో పాల్గొన్న వక్తలు**








**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** గురువారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), మంజీర విజ్ఞాన కేంద్రం సంఘాల ఆధ్వర్యంలో పటేల్ గూడా లోని ఇష్ట కాలేజీలో శీను టు డ్రగ్స్ కార్యక్రమం పై సదస్సు జరిగింది.ఈ సదసు కు ముఖ్యఅతిథిగా అమీన్పూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని ఆయన హెచ్చరించారు, డ్రగ్స్కు అలవాటు పడితే జీవితాలు నాశనమైతాయని ఆయన అన్నారు, డ్రగ్స్ సంబంధించిన సమాచారం ఏమాత్రం ఉన్న పోలీసులకు చేరవేయాలని ఆయన సూచించారు. డ్రగ్స్ పట్ల ప్రభుత్వం కఠినంగా ఉందని, కఠినంగా శిక్షిస్తామని ఆయన అన్నారు,యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.ఇష్ట విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్, అలాగే సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య మాట్లాడుతూ యువత ఎదుర్కొంటున్న సవాళ్లలో డ్రగ్స్ ఒకటిని అన్నారు, డ్రస్సుకు అలవాటు పడితే మన జీవితాలతో పాటు కుటుంబంలో సభ్యులందరి జీవితాలు నాశనమవుతాయని అన్నారు,డ్రస్సుకు అలవాటు పడిన వాళ్ళ జీవితాలు మధ్యలోనే ఆగిపోతాయని వారు హెచ్చరించారు. డ్రగ్స్ నుంచి యువత విముక్తి పొందాలని, డ్రగ్సురహిత సమాజ నిర్మాణం కోసం అందరు పాటు పాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు, డ్రగ్స్ కు అలవాటు పడిన యువత దేశ అభివృద్ధికి సాధ్యం కావట్లేదని, దేశం ముందుకు పోదని వారు అన్నారు, డ్రగ్స్ కు అలవాటు పడితే ఆరోగ్యాలు చినిస్తాయని,లక్షల రూ.లు ఖర్చు చేయాల్సి వస్తుందని ఆయన అన్నారు. కుటుంబాలు చిన్న బిన్నం అవుతాయని హెచ్చరించారు, ఆశయాలను సాధించలేరని అన్నారు.యువత డ్రక్షకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు, డ్రగ్స్ అరికట్టడంలో విద్యార్థులు, యువత, సంస్థలు, సంఘాలు అందరూ కలిసి కృషి చేయాలని ఆయన కోరారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అర్జున్, ఎం.వి.కె కన్వీనర్ అర్జున్,న్యాయవాది విజయ్,కాలేజి డీన్ ప్రవీణ్, ప్రిన్సిపల్ వాణి,సంసెన్,శ్రీనివాస్,సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి రైతుల పంటల రక్షణకు చర్యలు అవసరం

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.**



**తొర్రూరు ప్రతినిధి,సెప్టెంబర్ 25(పీసీడబ్ల్యూ న్యూస్):** పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ని హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకం గా గురువారం కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూ పాలకుర్తి నియోజకవర్గంలో వర్షపాతం ఉన్నప్పటికీ చెక్‌డ్యామ్‌లు నిండకపోవడం వలన రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, సాగునీటి కొరత కారణంగా పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. రైతుల సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం జనగామ జిల్లా, కొడకండ్ల మండలంలోని హాట్యా తండాలోని కాకతీయ కెనాల్ వద్ద స్లూయిస్ గేట్ ( ఓటి ) ఏర్పాటు చేసి నీటిని మళ్లించాలని మంత్రి ని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కోరారు. ఓటి ఏర్పాటుతో పాలకుర్తి నియోజకవర్గంలోని పోచారం, బొమ్మకల్, కర్కాల, చికటాయపాలెం గ్రామాల్లో ఉన్న చెక్‌డ్యామ్‌లు నిండిపోతాయని, ఫలితంగా రైతుల పంటలు రక్షించబడతాయని ఎమ్మెల్యే వివరించారు. చెక్‌డ్యామ్‌లు నిండితే సాగునీరు లభించి, రైతుల ఆర్థిక పరిస్థితి దృఢపడుతుందని వారు అన్నారు.రైతుల సమస్యలను శ్రద్ధగా విన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ ప్రతిపాదనను సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యేకి హామీ ఇచ్చారు.

# సిఆర్టీలకు పెండింగ్ వేతనాల విడుదలలో గూగులోతు దేశీరాం నాయక్ కృషి

**మూడు నెలల పెండింగ్ వేతనాల సమస్య పరిష్కారం - ఉపాధ్యాయుల కృతజ్ఞతలు**



**మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 25 (పి.సి.డబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా పరిధిలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో సేవలందిస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ ఉపాధ్యాయుల (సి ఆర్ టి)కు జూన్, జూలై, ఆగస్టు 2025 నెలల పెండింగ్ వేతనాలు విడుదల అయ్యాయి. ఈ వేతనాలు విడుదల కావడానికి గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ గూగులోతు దేశీరాం నాయక్ ప్రత్యేక కృషి చేశారు. బిల్లులు తయారు చేయించి ట్రెజరీకి పంపి, వెంటనే ఆమోదం తీసుకురావడంలో ఆయన చూపిన చొరవను ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కాంట్రాక్టు ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు దారావత్ బాలాజీ మాట్లాడుతూ – "ఉపాధ్యాయుల సమస్యల పట్ల గౌరవనీయులు ఎల్లప్పుడూ సానుకూలంగా స్పందిస్తూ సమయానికి పరిష్కారం చూపుతున్నందుకు మా కుటుంబాలు సంతోషంగా ఉన్నాయి" అన్నారు. అలాగే రాష్ట్ర ఆర్థిక శాఖలో ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న అనుమతి పత్రాన్ని ఎల్లప్పుడూ పర్యవేక్షిస్తూ ఆమోదం పొందేలా చేసిన రాష్ట్ర సి ఆర్ టి అధ్యక్షులు మాలోత్ సోమేశ్వర్, లీగల్ అడ్వైజర్ రామ్మోహన్ కు ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి బాదావత్ శ్రీను, జిల్లా నాయకులు భుక్య భరత్, తేజావత్ హుస్సేన్ నాయక్, పలు వురు ఉపాధ్యాయులు పాల్గొని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు.

# పేద కుటుంబం నుంచి గ్రూప్ -1 డీఎస్పీ వరకు - మల్లంపల్లి మౌనిక గర్వకారణం



**మల్లంపల్లి, సెప్టెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా మల్లంపల్లి గ్రామానికి చెందిన అల్లెపు సమ్మయ్య–సరోజనల కూతురు అల్లెపు మౌనిక తాజాగా టీజీపీఎస్సీ ప్రకటించిన లిగ్రూప్ 1 ఫలితాల్లో డి.ఎస్.పి.లిగా ఎంపికయ్యారు. బలహీన వర్గానికి చెందిన పేద కుటుంబం నుండి అత్యున్నత స్థాయి ఉద్యోగాన్ని సాధించడం గ్రామానికి గర్వకారణంగా మారింది. గురువారం మల్లంపల్లి ప్రజా సంఘాల నాయకులు మౌనికను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ –"మౌనిక కృషి ఆదర్శనీయం, అభినందనీయం. పేద కుటుంబంలో పుట్టి అకుంఠిత దీక్షతో సాధించిన ఈ విజయం యువతకు ఆదర్శం. జీవితంలో చదువుకు మించిన ఆయుధం లేదని నిరూపించింది. తల్లిదండ్రుల కృషి ఫలించి వారి కల నెరవేరింది. ములుగు జిల్లా గర్వకారణంగా నిలిచింది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గోల్కొండ రాజు, చిదర సంతోష్, మొర్రి రాజు యాదవ్, పొనుగంటి రవి, కానుగంటి సతీష్, కుక్కల సంపత్, ఎస్.ఆర్. రాజు, ఎడ్ల అనీల్ రెడ్డి, గోల్లెన సంతోష్, భూపతి మధు, మహ్మద్ బాబుల్, జింక వేణు తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# భూక్య ప్రకాష్‌కు ఓయూ డాక్టరేట్

**అభినందించిన జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్, సిసిపి శ్రీనివాస్, జెడ్ సి రవి కిరణ్**



**హైదరాబాద్ సెప్టెంబర్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఇంజనీరింగ్ కళాశాల, సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసర్ ఎం.వి. కృష్ణారావు పర్యవేక్షణలో పరిశోధన గ్రంథం పూర్తిచేసినందుకు భూక్య ప్రకాష్ కు విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం డాక్టరేట్ పట్టాను ప్రదానం చేసింది. భూక్య ప్రకాష్ ఏన్ ఎక్స్పెరిమెంటల్ స్టడీ ఆన్ పెర్ఫార్మెన్స్, స్ట్రెస్ స్ట్రెన్ బిహేవియర్ అండ్ మైక్రోస్ట్రక్చరల్ క్యారక్టరిస్టిక్స్ ఆఫ్ ఫైబర్ రిఇన్ఫోర్స్డ్ జియోపాలిమర్ కాంక్రీట్‌అనే అంశంపై తన పీహెచ్.డి. పరిశోధన పూర్తి చేశారు. భద్రాద్రి జిల్లా కొత్తగూడెం టౌన్‌కు చెందిన కిషన్, చంద్రి దంపతులకు జన్మించిన ప్రకాష్, ఖమ్మంలో బీ.టెక్ పూర్తిచేసి, అనంతరం హైదరాబాద్‌లోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎం.టెక్ అభ్యసించారు. ప్రస్తుతం జిహెచ్ఎంసి సికింద్రాబాద్ సర్కిల్–29, టౌన్ ప్లానింగ్ విభాగంలో న్యాక్ సైట్ ఇంజనీర్‌గా సేవలందిస్తున్నారు. ప్రకాష్ డాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, సికింద్రాబాద్ జోన్ కమిషనర్ రవికిరణ్, చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్, డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, టౌన్ ప్లానింగ్ ఏసిపి పావని, సిపి శ్రీనివాస్‌తో పాటు పలువురు అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. తన డాక్టరేట్‌ను తల్లిదండ్రులు కిషన్, చంద్రి వారికి అంకితం చేస్తున్నట్లు డా. భూక్య ప్రకాష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్యులు, సహ విద్యార్థులు, కొత్తగూడెం ప్రాంతానికి చెందిన పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# పండిత్ దిన్ డయల్ ఉపాధ్యాయ ఆశయాలను కొనసాగించాలి

**బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్**



**చిట్యాల సెప్టెంబర్ 25(పీసీడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో పండిత్ దీందాయల్ ఉపాధ్యాయ 109వ జయంతిని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మధుర లోని జీవితం నాగ్ల చంద్రబాన్ గ్రామంలో1916 సెప్టెంబర్ 25న జన్మించారని ఆయన చిన్ననాటి నుండే దేశభక్తిని అలవర్చుకొని రాష్ట్రీయ స్వయంసేవక్ (సంఘ్ ఆర్ఎస్ఎస్) లో సహ ప్రచారక్ పనిచేశారని దేశం కోసం ధర్మం కోసం కీలకంగా పనిచేశారని అన్నారు దీన్ దాయల్ ఉపాధ్యాయ గారిని ఆదర్శంగా తీసుకొని ఆశయాలను కొనసాగించాలని వెంకటేష్ గౌడ్ అన్నారు. జిల్లా మండల నాయకులు మైదం శ్రీకాంత్. చెక్క నరసయ్య. నీలి సుధాకర్ రెడ్డి. గుర్రపు రవి. ఏ లేటి శ్రీనివాస్ రెడ్డి. బండారి భద్రయ్య. అనుప మహేష్ కేంసారాపూ ప్రభాకర్ మదరపు రాజు. గొపగాని రాజు. బుర్రి తిరుపతి బోయిని అజయ్. కథం రాజు తదితరులు పాల్గొన్నారు.

# పాపయ్యపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా కొమురయ్య ఎన్నిక

**అమృ తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బోడా నర్సింహ**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల అధ్యక్షుడు సిద్దన రమేష్**





**నర్సంపేట చెన్నారావుపేట, సెప్టెంబర్ 25(పీసీడబ్ల్యూ న్యూస్):** చెన్నారావుపేట మండలం పాపయ్య పేట గ్రామం లో నూతన గ్రామ కమిటీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం అనంతరం గ్రామాల్లో నూతన కమిటీల నియామకల్లో భాగంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్ధాన్న రమేష్ మాట్లాడుతూ చెన్నారావుపేట మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్గా మండల రవి ఉపాధ్యక్షులుగా అబ్బదాసు సుధాకర్ మరియు బుడిగె వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శిగా అన్న బోయిన అనిల్ కోశాధికారిగా ముర్రి వీరస్వామి సహాయ కార్యదర్శి. బానోత్ సుమన్ యూత్ ప్రెసిడెంట్ మేడి సాయి అమృతండా గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా మంగిలాల్ ప్రధాన కార్యదర్శి గా భూక్య బాలు సహాయ కార్యదర్శి గా నూనవత్ నర్సులని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి భూక్య మోహన్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గుగులోథ్ ఈర్యా నాయక్ మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు అమీరొద్దీన్ మాజీ ఎంపీటీసీ రమ భాయ్ మైబు సింగ్ రాథోడ్ సొసైటీ డైరెక్టర్ మజ్జిక రాంబాబు వెంకటేశ్వర్లు కన్నం సందీప్ మేడి సంతోష్ అన్నెబొయిన సునీల్ ధన్సింగ్ వాల్య వెంకన్న హరిసింగ్ నర్సింహ క్రిష్ణ రమేష్ రాజేందర్ కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

# అధిక వర్షాలు యూరియా కొరత

- పంటలు కోల్పోయి దిక్కుతోచని స్థితిలో రైతాంగం
- యాసంగి వరి బోనస్ డబ్బులను జమ చేయకపోవడం అన్యాయం
- అధిక వర్షాలతో పంటలు కోల్పోయిన రైతులకు ఎకరాకు 25 వేల రూపాయలు ఇవ్వాలి
- సబ్సిడీ ఎత్తివేయడానికే యూరియా కొరతను సృష్టించిన కేంద్రం
- మద్దతు ధర తగ్గకుండా రైతుల పత్తిని కొనాలి
- ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్
- ఏఐకేఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా







**వరంగల్ సెప్టెంబర్ 25, (పీసీడబ్ల్యూ న్యూస్):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో రైతాంగం తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలోకి నెట్టి వేయబడుతున్నారని తక్షణమే రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రస్తుతం రైతాంగం ఎదుర్కొంటు న్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వరంగల్ కలెక్టరేట్ వద్ద వర్షంలో తడుస్తూ ప్లే కార్డ్స్, బ్యానర్లు చేతబూని నినాదాలు చేస్తూ ఆందోళన నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి 40 లక్షల ఎకరాలు సాగు అవుతుందని అంచనా వేసిన రాష్ట్ర ప్రభుత్వం అందుకు అనుగుణంగా ఎరువులు రుణాలు విత్తనాలు సమకూర్చడంలో విఫలం చెందిందన్నారు. ఈ క్రమంలో యూరియా కొరత అధిక వర్షాలతో రైతుల పంటలు తీవ్రంగా దెబ్బతిని దిగుబడి రాని పరిస్థితి నెలకొన్నదని దాంతో రైతులు మనోవేదనకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కావాల్సినంత యూరియా అందించకుండా ఎరువులపై ఉన్న సబ్సిడీని ఎత్తివేసేందుకు కుట్ర పన్నిందని ఆరోపించారు. జిల్లాలో లక్ష 14 వేల ఎకరాలలో పత్తి పంటను వేశారని అందులో ఎకరాకు రెండు మూడు క్వింటాల్ సైతం దిగుబడి వచ్చే పరిస్థితి లేదని అట్టిపత్తిని సైతం మద్దతు ధరకు కొనుగోలు చేయాల్సిన సిసిఐ రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఫ్లాట్ బుకింగ్ అంటూ అనేక ఆంక్షలు విధించి ప్రైవేట్ వ్యాపారులకు వత్తాసు పలుకుతున్నారని ఇది సరైనది కాదని రైతులు తీసుకువచ్చే పత్తిని దేశరత్తుగా మద్దతు ధర తగ్గకుండా మార్కెట్లో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే దేశీయ పత్తి రైతులకు హాని కలిగించే విదేశీ పత్తి దిగుమతులపై ఎత్తివేసిన 11% దిగుమతి సుంకాలను తక్షణమే పునరుద్ధరించి పత్తి రైతులకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. గత యాసంగిలో రైతులు ఆరుగాలంకస్టించి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి సన్న రకం వరి ధాన్యాన్ని పండిస్తే ప్రభుత్వం క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రచార ఆర్భాటం చేసి నేటికీ రైతుల ఖాతాలో జమ చేయకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైన తక్షణమే రైతులకు రావలసిన బోనస్ డబ్బులను చెల్లించాలని కోరారు. వాస్తవ సాగుదారులైన కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని ఇలాంటి పరిస్థితులలో సాగు దారులను ఆదుకునేందుకు పంటలు కోల్పోయిన రైతులను క్షేత్రస్థాయిలో గుర్తించి ఎకరాకు 25వేల రూపాయల పరిహారాన్ని ఇవ్వాలని లేకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి కి సమస్యలతో కూడిన మెమోరాండాన్ని అందించారు. ఈ ఆందోళనలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గోనె కుమారస్వామి ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహమ్మద్ ఇస్మాయిల్ కుసుంబా బాబురావు సీనియర్ నాయకులు నాగెల్లి కొమురయ్య సహాయ కార్యదర్శి గోనే రామచందర్ జిల్లా నాయకులు మహమ్మద్ రాజా సాహెబ్ చెవ్వ కుమారస్వామి గటికే మొగిలి సోమిడి రవి దేవర రాజు రాజమల్లు వెంకటస్వామి రాజేందర్ వీరన్న తదితరులతో పాటు ఇతరులు పాల్గొన్నారు.

# ఆర్థిక పరిస్థితి కనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు



- 3 కోట్ల 31 లక్షల రూపాయలు అభివృద్ధి పనులు
- కూసుమంచి మండలంలో అంతర్గత సీసీ రోడ్డు, సైడ్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి




**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ పేదలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం మంగలి తండ గ్రామంలో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... మంగలి తండ గ్రామంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 30 లక్షల 50 వేల రూపాయలతో అంతర్గత సిసి రోడ్లు నిర్మించామని, అదనంగా మరో 15 లక్షలు రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. కోటి 63 లక్షల రూపాయలతో మంగళి తండా నుంచి దుబ్బతండ వరకు బీటి రోడ్డు మంజూరు చేసుకున్నామని, త్వరలో టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని చెప్పారు. మంగళి తండా గ్రామానికి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 3 కోట్ల 31 లక్షల రూపాయలు అభివృద్ధి పనులు మంజూరు చేసామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలులో వెనక్కి తగ్గడం లేదని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ 200 యూనిట్ల ఉచితవిద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా సహాయం 12 వేలకు పెంపు, సన్న బియ్యం సరఫరా, 11 లక్షల నూతన రేషన్ కార్డుల జారీ, పాత రేషన్ కార్డులలో 17 లక్షల కొత్త పేర్లు నమోదు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. గత ప్రభుత్వం పేదలకు సొంతిల్లు అందించే పథకం నిర్లక్ష్యం చేసిందని, ప్రజా ప్రభుత్వం 22 వేల 500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని అన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో మూడు విడతల్లో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అన్నారు. అనంతరం మంత్రివర్యులు ఈశ్వర మాదారం గ్రామంలో 10 లక్షలతో, తళ్లగడ్డ తండా గ్రామంలో 10 లక్షలతో, పెరిక సింగారం గ్రామంలో 35 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, భగత్ వీడు గ్రామంలో 10 లక్షలతో నిర్మించనున్న సైడ్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు. పెరికసింగారం గ్రామంలో మంత్రి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఇఇ పవార్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపిడివో రామచంద్ర రావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ

**● ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్, నగర అధ్యక్షులు పగడాల నాగరాజు ● వైభవంగా బిఆర్ఎస్ కార్యాలయంలో 5వ రోజు 'అట్ల బతుకమ్మ' వేడుకలు..**






**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక, ప్రకృతిని పూజించే గొప్ప పండుగ 'బతుకమ్మ' అని ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్, నగర అధ్యక్షులు పగడాల నాగరాజు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఐదవ రోజు 'అట్ల బతుకమ్మ' సందర్భంగా మహిళలు, చిన్నారులు వేస్తున్న నృత్యాలలో పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని వారిని ఉత్తేజ పరిచారు. మహిళలంతా కలిసికట్టుగా గౌరమ్మ తల్లికి పసుపు, కుంకుమ, పూలతో పూజించారు. కార్యాలయంలో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ ఆట పాటలతో సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించుకుంటున్న బతుకమ్మ పండుగలో తొమ్మిది రోజులు రకరకాలుగా గౌరమ్మను కొలుచుకొంటూ, కలిసికట్టుగా అందరూ ఒకేచోట చేరి ఆడుతూ, పాడుతూ బతుకమ్మను పూజించుకోవడం ఆనవాయితీ. ముఖ్యంగా చిన్నారులు ఆట, పాటలతో చేసిన సందడి ఎంతో అలరింపజేశాయి. అనంతరం మహిళలు, చిన్నారులు, యువతులకు, పార్టీ జిల్లా నాయకులు స్వీట్లు పంచి పెట్టారు.

# మాకు న్యాయం చేయండి

**● ప్రమాదం జరిగి 5లక్షలు నష్టపోయాము**

**● పోలీసుల నిర్లక్ష్యమే నష్టానికి కారణం..?**

**● విలేకరుల సమావేశంలో బాధితురాలు ఇంటూరి ధనలక్ష్మీ**




**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :** టూ వీలర్ పై వెళ్తున్న నన్ను, బోడేపుడి నరేష్ లను వెనుకనుండి కారుతో ఢీకొట్టి, మాకు దెబ్బలు తగిలి కేసు నమోదైనప్పటికీ మాకు న్యాయం జరగలేదని ఇంటూరి ధనలక్ష్మీ ఆరోపించింది.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నరేష్, ఇంటూరి ధనలక్ష్మీ మాట్లాడుతూ... అక్టోబర్ 14, 2022న వైరా బ్రిడ్జి పై టూ వీలర్ తో వెళ్తున్న మమ్మల్ని వెనుకనుంచి కారు ఢీ కొట్టి యాక్సిడెంట్ జరగడం వలన మూడు దంతాలు ఊడిపోయి, కాలు ఫ్యాక్చర్ అయి, తలలో రక్తం గడ్డకట్టి సృహలో లేని మమ్ములను అంబులెన్స్ డ్రైవర్ ప్రభుత్వ ఆసుపత్రికి కాకుండా ఖమ్మం లోకి ప్రయివేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లాడని, మా బ్యాగులో ఉన్న డబ్బు, బంగారు వస్తువులు పోయాయని, అంబులెన్స్ డ్రైవర్ పై అనుమానం వ్యక్తం చేశారు. వైద్యం చేయించుకోవడానికి రూ. 5లక్షలు ఖర్చు అయ్యాయని తెలిపారు. సిసి ఫుటేజ్ ఆధారాలు ఉన్నప్పటికీ వైరా పోలీసులు యాక్సిడెంట్ చేసిన కారును గుర్తించలేదు, కనీసం పట్టించుకోకుండా కేసును కొట్టేసి మాకు అన్యాయం చేశారని ఆరోపించారు. జిల్లా అధికారులు మా యాక్సిడెంట్ కేసును పూర్తి స్థాయిలో విచారణ జరిపి, మాకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

# ఇటీవల మరణించిన చేనేత కార్మికుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**పరకాల, సెప్టెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పరకాల పట్టణం పెద్ద రాజిపేట గ్రామ నివాసి పద్మశాలి కులానికి చెందిన చేనేత కార్మికుడు ముదిగొండ రఘు ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. రఘు ఫోటోకు పూలు వేసి నివాళులర్పించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి. కుటుంబ సభ్యులను ఓదార్చుతూ తక్షణ సహాయం క్రింది ?10,000/-రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. గతంలో గృహలక్ష్మి క్రింద ఇళ్లు మంజూరైతె ఉన్న ఇల్లును కూల్చి కట్టుకోవడం జరిగింది.కొంతమేరకు నిర్మాణం జరిగింది. అని అన్నారు.తేదీ 21-09-2025న అనారోగ్యంతో ముదిగొండ రఘు మరణించడంతో కిరాయికి ఉన్నచోట శవాన్ని వేయనీయలేదు అందుచేత.. పరదాలు ఏర్పాటు చేసుకుని దహన సంస్కారాలు నిర్వహించారు.నేడు కురుస్తున్న వర్షానికి గజగజ వనుక్కుంటూ అదే పరదాల క్రింద మృతిని బార్య ఇద్దరు కూతుళ్లు తల దాచుకుంటున్న దృశ్యాన్ని ప్రత్యక్షంగా చూసి చలించిన ఎమ్మెల్యే. కార్యక్రమాల అనంతరం కలవండి మీకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాను అని ఆ కుటుంబానికి దైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, పరకాల మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు దాసరి బిక్షపతి ఏఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, నడికూడ మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు గాదె శంకరయ్య, రాయపర్తి మాజీ ఎంపిటిసి పర్నం మల్లారెడ్డి, మడికొండ శ్రీనివాస్,పంబ శ్రీనివాస్, ఉడుత సంపత్, పాడి కల్పణ, పెండల చంద్రమౌళి మరియు పద్మశాలి కులస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచి సక్రమంగా అమలు చేయాలి

**● సిపిఐ జాతీయ మహాసభ డిమాండ్ ● బికేయంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు**

**వరంగల్, సెప్టెంబర్ 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి రూ.రెండు లక్షల 70 వేల కోట్లు నిధులు కేటాయించి సంవత్సరంలో 200 రోజులు పనులు కలిగించి రోజుకు 800 రూపాయల కూలి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ చండీగఢ్ లో జరిగిన సిపిఐ 25వ జాతీయ మహాసభ తీర్మానించినట్లు భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో తెలిపారు . బి కే యం యు జాతీయ ప్రధాన కార్యదర్శి గుల్జారి సింగ్ గోరియ ప్రతిపాదించిన తీర్మానాన్ని మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించిందన్నారు. వామపక్ష పార్టీల మద్దతుతో యూపీఏ ప్రభుత్వం ప్రారంభించిన గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతున్నదన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వలసలను నిరోధించేందుకు గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించేందుకు ప్రవేశపెట్టిన చారిత్రాత్మకమైన ఈ పథకాన్ని సక్రమంగా అమలు పరిచేందుకు నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని, పని ప్రదేశాలలో కార్మికులకు కనీస అవసరాలైన మంచి నీరు, నీడ, మెడికల్ కిట్ మొదలైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రమాదవశాత్తు మరణిం చిన కుటుంబాలకు25లక్షల రూపాయలు ఎక్స్గ్రేసియో చెల్లించాలని , ఉపాధి హామీ పనులలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని,పట్టణ ఉపాధి హామీ చట్టాన్ని తెచ్చి పట్టణాలలోని కార్మికులకు పనులను కలిగించాలని మహాసభ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తీర్మాంచిందన్నారు. గ్రామీణ, పట్టణ పేదలు ఉపాధి హామీ చట్టపరిరక్షణ, సక్రమ అమలు కోసం సమరశీల పోరాటాలు నిర్వహించాలని సిపిఐ జాతీయ మహాసభ పిలుపు నిచ్చినట్లు వెంకట్రాములు తెలియజేశారు.



# టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డిపై మేయర్ సురేష్ బాబు కార్పొరేటర్ల ధ్వజం

**కడప సెప్టెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :** టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని మేయర్ సురేష్ బాబు, కార్పొరేటర్లు అన్నారు. అపూర్వ కల్యాణ మండపం లో గురువారం మేయర్ సురేష్ బాబు,కార్పొరేటర్లు విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు.వారు మాట్లాడుతుకార్యకర్తలే నిన్ను అసహ్యాయించుకుంటున్నారని కోచమైన సిగ్గుండాలన్నారు. పార్టీ కార్యకర్తలు పట్టుకొమ్మల్లాంటి వాళ్ళని,అలాంటి కార్యకర్తలను పక్కన పెట్టిన నువ్వు ఒక మనిషివేనా అంటు ఆగ్రహం వ్యక్తం చేశారు.శ్రీనివాసులు రెడ్డి నీ అవినీతి భాగవతం గురించి మీవాళ్ళే చర్చించుకుంటున్నారన్నారు. బుగ్గవంక పనుల్లో నువ్వెంత దోచుకున్నావో తెలుసా!అని ఎద్దేవా చేశారు. 30లక్షల పనికి మూడు కొట్లు ఖర్చు చేసి దోచుకున్న మాట వాస్తవం కాదా అని నిలదీశారు.కడపకు ఒక్క పైసా నిధులు తెచ్చారా అని ప్రశ్నించారు.ఎమ్మెల్యే గా గెలిచిన మాధవి రెడ్డి కడపకు ఎంత మేర నిధులు తెచ్చారో చెప్పే దమ్ము దైర్యం మీకు ఉందా



అన్నారు.మా నిధులతో టెంకాయలు కొట్టడానికి మీకు సిగ్గులేదా అని ఎద్దేవా చేశారు.వేల కోట్లతో అభివృద్ధి చేసిన చరిత్ర మా పార్టీదనిపందికొక్కుల్లా మేసిన మీరా మమ్మల్ని విమర్శించేదని నిలదీశారు. బుగ్గవంక బ్యూటిఫికెషన్ పనులు వైఎస్ హయాంలో 70కోట్ల మేర పనులు చేపడితే దాన్ని కూడా జగన్ హయాంలో పూర్తి చేశామన్నారు. ఎమ్మెల్యే మాధవి రెడ్డికి కుర్చీ ఇచ్చి గౌరవిస్తే ఆమె అబ్బ సొత్తు అయినట్లు నియంతలా వ్యవహారించిందన్నారు.సర్వసభ్య సమావేశంలోనే సాటి మహిళను అవమానపరచిన ఎమ్మెల్యే మాధవి రెడ్డి అన్నారు.కుర్చీ కోసమే ప్రాకులాడుతున్నానని మాట్లాడటానికి సిగ్గుండాలన్నారు. కుర్చీ కుర్చీ అని ప్రాకులాడేది ఎవరో ప్రజలకు తెలుసని,అభివృద్ధి కోసం కాదు కుర్చీ కోసమే ఎమ్మెల్యే మాధవి రెడ్డి ఆరాటమన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసిన అజెండాను చించి వేసింది ఎమ్మెల్యే మాధవి రెడ్డని ప్రజా సమస్యలపై తీర్మానం చేస్తే కోర్టుకు వెళ్లిన ఎమ్మెల్యే మాధవి రెడ్డి అభివృద్ధి నిరోధకులు కాదా..15వ ఫైనాన్స్ నిధులు కూడా రాకుండా చేసింది మీరు కాదా? అన్నారు.అవినీతి జరిగింది అని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా..నిరూపించలేకపోతె రాజకీయ సన్యాసం తీసుకుంటావా.. శ్రీనివాసులు రెడ్డికి మేయర్ సురేష్ బాబు సవాల్..పూటకో పార్టీ మారే శ్రీనివాసులు రెడ్డి నీకు మాట్లాడే అర్హత లేదు..30ఏళ్లుగా పార్టీ జండా మోసిన వారిని పక్కన పెట్టింది నువ్వు కాదా శ్రీనివాసులు రెడ్డి.నిందెలు మోపే ముందు నీ చరిత్ర ఏంటో తెలుసుకొని మాట్లాడాలన్నారు. మీ తీరు చూసి ప్రజలే అసహ్యించుకుంటున్నారన్నరు. ఈ మీడియా సమావేశంలో నగరంలోనికార్పొరేటర్లందరూ పాల్గొన్నారు

# ప్రజలకు అందుబాటు ధరలకే ఎలక్ట్రానిక్ బైక్స్

**ప్రొద్దుటూరు సెప్టెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రజలకు అనుకూలంగా అందుబాటు ధరలకే ఎలక్ట్రానిక్ బైక్స్ ఉన్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆడమ్స్ ఈ బైక్ నెట్వర్క్ లీడర్ శ్రీనివాసులు తెలిపారు.గురువారం పట్టణంలోని కొర్రపాడు రోడ్డు లో ఆర్ అండ్ బి బిల్డింగ్ ఎదురుగా ఏర్పాటు చేసిన ఆడమ్ ఈ బైక్స్ ప్రొద్దుటూరు ప్రాంచేజీ మహమ్మద్ కియా ఈ బైక్స్ షోరూమ్ ను ఆయన కంపెనీ సిఎన్ఎఫ్ చౌదరి, స్థానిక డీలర్ అండ్ ట్రైనర్ మహబూబ్ బాషా తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు ప్రజలకు ఎలక్ట్రికల్ బైక్స్ అందించే ఉద్దేశంతో ఈ షోరూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణ కోసం ఎలక్ట్రికల్ బైక్స్ వాడాలని, పెట్రోల్, డీజల్ వలన వాతావరణం వేడెక్కడం, కాలుష్యం ఏర్పడుతుందని వివరించారు.



కాలుష్యం వలన చాలామంది మరణించారన్నారు. ప్రతి ఒక్కరూ భావితరాల కోసం ఎలక్ట్రికల్ బైక్స్ వాడాలని ప్రధాని మోదీ సైతం ఇదే చెబుతున్నారని వివరించారు. ప్రతి ఒక్కరి సంపాదనలో 25 నుండి 30 శాతం పెట్రోల్, డీజల్ కు ఖర్చు చేయాల్సి వస్తుందని, దీని నివారణకే ఈ బైక్స్ అని, భవిష్యత్తులో పెట్రోల్, డీజల్ కనుమరుగవుతాయని . కస్టమర్ కు కూడా ఇన్ కం వచ్చె అవకాశం ఈ ఆడమ్స్ బైక్ వారు కల్పిస్తున్నారని తెలిపారు. ఆర్థికంగా ఎదిగే అవకాశం. షోరూమ్ డిస్ట్రిబూటర్ ను అడిగి మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు. తమకు ఆంధ్ర, తెలంగాణలో 300 యూనిట్లు వున్నాయని, దేశ వ్యాప్తంగా గత 5 సంవత్సరాలుగా 1580 దేశ వ్యాప్తంగా షోరూమ్ లు, 7 నిర్మాణ షోరూమ్ లు వున్నాయని వివరించారు. స్థానిక డీలర్ మహబూబ్ బాషా మాట్లాడుతూబైక్స్ 80 వేల నుండి 1.50 లక్షల వరకు ధరలో అందుబాటులో వున్నాయని, బజాజ్, శ్రీరామ్ ఫైనాన్స్, దసరా దీపావళి సందర్భంగా డిస్కౌంట్ తో అందిస్తున్నామని వివరించారు. సిఎన్ఎఫ్ చౌదరి మాట్లాడుతూప్రతి ఒక్కరికీ బిజినెస్ ఆపర్చునిటీ ఆడమ్స్ బైక్ అందిస్తోందని తెలిపారు. అన్ని రకాల వాహనాలు అందుబాటులో వున్నాయని, లిథియం అయాన్ బ్యాటరీ వాడటం వలన ఈ బైక్స్ పేలడం చాలా తక్కువ అని వివరించారు. కర్నాటక ప్రభుత్వం బెస్ట్ సేపెస్ట్ వెహికల్ అవార్డు వచ్చిందని తెలిపారు. ప్రజలు తక్కువ ధరకు కొనే వెహికల్స్ అధికంగా పేలుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిత్యవసర సరుకులు డీలర్ల ద్వారా కొనుగోలుకు స్మార్ట్ రేషన్ కార్డు

**● కడప కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్. టి వెంకట సుబ్బారెడ్డి( బుజ్జన్న)**

**చెన్నూరు, సెప్టెంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా డీలర్ షాపు నుంచి ప్రజలు నిత్యవసర సరుకులు డీలర్ల ద్వారా కొనుగోలు చేసేందుకు స్మార్ట్ రేషన్ కార్డులు ప్రవేశపెట్టిందని కడప కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్. తాడిగోట్ల వెంకటసుబ్బారెడ్డి( బుజ్జన్న) పేర్కొన్నారు.



చెన్నూరు మండలం రామనపల్లి గ్రామంలో గురువారం మండల తాసిల్దార్ టి సరస్వతి రెవిన్యూ సిబ్బంది సచివాలయం సిబ్బంది డీలర్లు.సాయంతో ప్రతి ఇంటికి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డులో రాజముద్ర కుటుంబ యజమాని ఫోటో కుటుంబ సభ్యుల పేర్లుఅడ్రస్ తో మాత్రమే స్మార్ట్ కార్డు ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మండల తాసిల్దార్ టి. సరస్వతి. మాట్లాడుతూ చెన్నూరు మండల వ్యాప్తంగా 10.573. స్మార్ట్ రేషన్ కార్డులు 24 డీలర్ షాపుల ద్వారా ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఈ రేషన్ స్మార్ట్ కార్డులు ఆయా గ్రామ పంచాయతీ పరిధిలో సచివాలయం ఉద్యోగులు రెవిన్యూ సిబ్బంది డీలర్ల ద్వారా పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నా రు. జిల్లా బిసి తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి వేల్పుల సుబ్రహ్మణ్యం. ఆర్ ఐ సుబ్బారెడ్డి. వీఆర్వో. వేణు. డీలర్లు రవి. కత్తి లక్ష్మయ్య. మిట్ట మల్లికార్జున. శరభ నరసింహ చారి. సచివాలయ ఉద్యోగులు ప్రజలు పాల్గొన్నారు.